ANDHRA BHOOMI Regd. No. H/SD-6.
SECUNDERABAD, ANDHRA PRADESH

Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office: Three Lines—72126

ఉదయం

Largest Circulated Telugu Daily Published from the Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

భూగర్భ జల పరిశోధకులు

పాతాళగంగ కల ప్రదేశములను కనిపెట్టి వాటిలోతు వ్యవసాయమునకు సరిపడు జలాధారములను చెప్పగలరు కొత్తబావులు, గొట్టపు బావులు త్రవ్వుటకు ముందుగా వీరిని సంప్రదించండి. ఆంధ్ర. మహారాష్ట్ర. తమిళనాడులలో వందల కొలది బావులు, గొట్టపు బావులను విజయవంతంగా కనిపెట్టి వ్యవసాయాభివృద్ధికి తోడ్పడిరి. వీరిని సంప్రదించు అడ్రసు: ఎన్. పి. ప్రేమచంద్రరావు (బి.ఎస్.సి) వాటర్ డివైనరు.
3-6-476, లిబర్టీరోడ్డు ఇండియన్ బ్యాంక్ (ఎదురుగా), హిమాయత్‌నగర్, హైదరాబాద్-500029.
ఫోన్: నెం. 61822.

నాణ్యతకు దార్ఢ్యానికి మన్నికకు గుర్తుంచుకోండి.
గణేష్
రోలింగ్ షట్టర్స్
తయారు చేయువారు:
గణేష్ రోలింగ్ షట్టర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్క్స్
17-3-1024, కవాడిగూడ, సికింద్రాబాద్-3, ఫోన్: 62777

సంపుటి : 17 సంచిక 106 * సికిందరాబాద్ 16-1-1977 ఆదివారం * 8 పేజీలు 25 పైసలు

సహకార సంఘాల విలీనానికి వీలు కల్పిస్తూ ఆర్డినెన్స్

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 15

సహకార సంఘాలు ఆర్థికంగా స్తోమత కలిగి ఉండేటట్టు చూడటానికై సహకార సంఘాల విలీనానికి, లేక రద్దుచేయడానికి గాను సహకార సంఘాల రిజిస్ట్రార్‌కు అధికారమిస్తూ రాష్ట్రగవర్నర్ ఒక ఆర్డినెన్స్ జారీ చేసారు.

ఈనెల 12న జారీచేసిన ఈ ఆర్డినెన్స్ తక్షణం అమలులోకివస్తుంది. ఆర్డినెన్స్‌ను నేడు పత్రికలకు విడుదల చేసారు.

సహకార సంఘాలకు ఆర్థికస్తోమత కల్పించడానికి, సహకార సంఘాలు ఒకే ప్రయోజనంకోసం ఒకే ప్రాంతంలో ఒకటి కన్నా అధికంగా ఉంటేనూ, లేక వాటి పాలన సక్రమంగా సమర్థవంతంగా ఉండే టట్టు చూడటానికీ, ప్రజా ప్రయోజనం దృష్ట్యానూ సహకార సంఘాల విలీనానికి లేక ఏ సహకార సంఘాన్నైనా రద్దుచేయడానికి రిజిస్ట్రార్‌కు ఈ ఆర్డినెన్స్ ద్వారా అధికారాలు సంక్రమించాయి.

1977 సంవత్సరంలో గవర్నర్ జారీ చేసిన తొలి ఆర్డినెన్స్ ఇది. సహకార సంఘాల చట్టం సవరణ ఆర్డినెన్స్‌గా దీనిని వ్యవహరిస్తారు.

శ్రీలంక రైల్వేసిబ్బంది సమ్మె విరమణ

కొలంబో, జనవరి 15

శ్రీలంకలో సమ్మె చేస్తున్న రైల్వే సిబ్బంది సోమవారం నుండి విధులకు హాజరు కావాలని నిర్ణయం గైకొన్నట్టు యూనియన్ ప్రతినిధి చెప్పారు.

దక్షిణాఫ్రికా విమోచనకు ఇండియా సహాయానికై మూసాముల్లా విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 15

దక్షిణాఫ్రికాలో జాత్యహంకార ప్రభుత్వాన్ని అంతమొందించడానికి ప్రజలు సాయుధ విప్లవాన్ని ప్రారంభించేరోజు అత్యంత దగ్గరలోనే ఉన్నదని దక్షిణాఫ్రికాలోని ఆఫ్రికా జాతీయ కాంగ్రెస్ దౌత్య వర్గం ప్రధాన ప్రతినిధి మూసాముల్లా నేడిక్కడ తెలియజేశారు.

దౌర్జన్యాన్ని దౌర్జన్యంతోనే ప్రతిఘటించాలన్నది దక్షిణాఫ్రికా విశ్వాసమని ఆయన అన్నారు.

దక్షిణాఫ్రికా అభివృద్ధి నిరోధక సామ్రాజ్యవాద ప్రభుత్వం ఆఫ్రికా ఖండంలో స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు అత్యంత ప్రమాదకరంగా పరిణమించినదని స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఆయన వివరించారు.

దక్షిణాఫ్రికాలో ప్రస్తుతం చెలరేగుతున్న జాతికలహాలు అంతర్జాతీయ పరంగా వ్యాపించే ప్రమాదం ఉన్న సంగతిని నిర్లక్ష్యంచేస్తే ప్రపంచరాజ్యాలకు సర్వనాశనం తప్పదని ఆయన హెచ్చరించాడు.

అణుశక్తి దుర్వినియోగం నిరోధక ఒప్పందంపై దక్షిణాఫ్రికా సంతకంచేయక పోవడానికి అణుశక్తినిశాంతియుత ప్రయోజనాలకు కాక స్వప్రయోజనాలకు వాడుకోవాలన్న దురుద్దేశ్యమే కారణమని ఆయన వివరించారు.

దక్షిణాఫ్రికావిముక్తి పోరాటానికి భారతదేశం పూర్తిమద్దతునిస్తుందనిఇటీవలప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఆఫ్రికా దేశాలలో పర్యటిస్తూ చేసిన ప్రకటన పట్ల ఆయన తన సంతోషాన్ని వ్యక్తం చేశారు.

తమ దేశంలోని స్వాతంత్ర్యయోధులకు ప్రస్తుతం ఆర్థిక సహాయం ఎంతైనా అవసరమని ఈ విషయంలో భారతదేశం సహాయం అందించాలనీ ఆయన విజ్ఞప్తి చేశారు. వియత్నాంలో గుణపాఠాన్ని నేర్చుకొన్న పశ్చిమ దేశాలు దక్షిణాఫ్రికా వ్యవహారాలలో ప్రత్యేకంగా జోక్యం కల్పించుకోవు కాని, దక్షిణాఫ్రికా శ్వేత జాతి ప్రభుత్వానికి పరోక్షంగా సహాయం కొనసాగిస్తాయని ఆయన అన్నారు. ఐక్యరాజ్యసమితి సభ్యత్వ దేశాలు తమ వీటో హక్కును దక్షిణాఫ్రికా జాత్యహంకార ప్రభుత్వానికి మద్దతుగా వ్రయోగించరాదని ఆయన విజ్ఞప్తి చేశారు.

దుకాణాలలో సగం ఉద్యోగాలు స్త్రీలకు కేటాయించే సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ జనవరి 15

అన్ని దుకాణాలలోను స్త్రీలకు సగం ఉద్యోగాలు కేటాయించడానికి ఉద్దేశించిన ఒక ప్రతిపాదనను రాష్ట్రప్రభుత్వం పరిశీలిస్తున్నదని కార్మికమంత్రి శ్రీటి.అంజయ్య నేడు వెల్లడించారు ఇకపైన దుకాణాలలో వచ్చే ఖాళీలకు ఈ నిబంధన వర్తించ గలదని ఆయన అన్నారు.

ఇక్కడ జరుగుతున్న పారిశ్రామిక ప్రదర్శనలో కార్మికశాఖ ప్రదర్శన విభాగానికి ఆయన ప్రారంభోత్సవం చేస్తూ పైవిషయాన్ని చెప్పారు.

సి. పి. ఐ. వైఖరిపై 61 మంది ఎం. పీల విమర్శ

న్యూఢిల్లీ, జనవరి 15 (సమాచార్)

సి.పి.ఐ. వైఖరిని నిశితంగా విమర్శిస్తూ కాంగ్రెస్‌పార్టీకి చెందిన 61 మంది పార్లమెంటు సభ్యులు నేడొక ప్రకటన విడుదల చేసారు.

కాంగ్రెస్‌లో సహకారము, అవగాహన అంటూ సి.పి.ఐ. నాయకులు చేస్తున్న ప్రకటనలు పూర్తిగా మోసమని, వారి ఉద్దేశ్యాలు స్పష్టంగా లేవని ఆ పార్లమెంటు సభ్యులు తమ ప్రకటనలో వ్యవహరాలలో ప్రత్యేకంగా జోక్యం కల్పించుకోవు కాని, దక్షిణాఫ్రికా శ్వేత జాతి ప్రభుత్వానికి పరోక్షంగా సహాయం కొనసాగిస్తాయని ఆయన అన్నారు. ఐక్యరాజ్యసమితి సభ్యత్వ దేశాలు తమ వీటో హక్కును దక్షిణాఫ్రికా జాత్యహంకార ప్రభుత్వానికి మద్దతుగా వ్రయోగించరాదని ఆయన విజ్ఞప్తి చేశారు.

దేశంలో పరిస్థితిపై సి.పి.ఐ. చర్చపూర్తి

బెంగుళూర్, జనవరి 15 (సమాచార్)

జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులపై పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్ర రాజేశ్వరరావు సమర్పించిన నివేదికపై ఇక్కడ సి.పి.ఐ కేంద్ర కార్యవర్గ సమావేశంలో గత మూడు రోజులుగా జరుగుతున్న చర్చ నేడు పూర్తయింది.

పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్.ఎ.డాంగే శ్రీ భూపేష్‌గుప్త,శ్రీఇంద్రజిత్ గుప్త, శ్రీఎం. ఎస్.గోవిందన్‌నాయర్,శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ శ్రీ బిక్కాలాల్, శ్రీ ఎస్. జి. సర్దేశాయి ప్రభృతులు నిన్నటి చర్చలో పాల్గొన్నట్టు కేంద్ర కమిటీ సభ్యుడు శ్రీ మెహిర్‌సేన్ చెప్పారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, ఒరిస్సా, కర్ణాటక, పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్, బీహార్, మహారాష్ట్రలలోని వివిధ ప్రాంతాలలో తలెత్తిన దారుణ దుర్భిక్ష పరిస్థితులపట్ల ఈ కమిటీ ఒక తీర్మానంలో ఆందోళన వ్యక్తపరిచింది. ఈ దుర్భిక్షం వల్ల కొట్లాదిరూపాయల విలువయిన పంటలు పోయాయని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

కాంగ్రెస్‌తో ఏకకాలంలో పోరాటం ఐక్యకార్యాచరణలకు సి. పి. ఐ నిర్ణయం

బెంగుళూరు, జనవరి 15 (సమాచార్)

కాంగ్రెస్‌తో ఏక కాలంలో ఐక్య కార్యాచరణ, పోరాటమూ సాగించే ప్రస్తుత పద్ధతి సమైనదేనని ఇకముందు కూడా ఇదే విధానం అవలంబించాలనీ, మితవాద కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ నిర్ణయించినట్టు తెలిసింది. దేశభక్తియుత, ప్రజాస్వామ్య శక్తులు, ముఖ్యంగా కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీల మధ్య ఐక్యత సాధించడానికి ఇదొక్కటే సరియైన మార్గమనీ, దేశ భవిష్యత్తుకు ఇటువంటి ఐక్యత అవశ్యకత ఎంతయినా కలదనీ, కార్యదర్శి నివేదికపై ఈ కమిటీ సమావేశంలో నిన్న జరిగిన చర్చలో పాల్గొన్న వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ కమిటీ సమావేశంలో పాల్గొన్న కొందరు సభ్యులద్వారా ఈ వివరం తెలిసింది.

పార్టీ అగ్రనాయకులు ఒకవైపు కాంగ్రెస్‌తో ఐక్యత అవసరమని చెబుతూ ఉండగా ఒరిస్సాకుచెందిన రాష్ట్రనాయకులు కాంగ్రెస్‌ను నిర్మూలించే వరకు పోరాటం సాగించవలసిందేనని మరోవైపు చెబుతున్నారు.

ఒరిస్సా శాసనసభలో కమ్యూనిస్టు బృందం నాయకుడు శ్రీ లోకనాథ్ చౌదురి నిన్న ఇక్కడికి సమీపంలోఉన్న ఎర్రామాపట్టణంలో ఒక విందు సమావేశంలో ప్రసంగిస్తూ పైవిధంగా అన్నారు. "కమ్యూనిస్టుపార్టీ సలహా విన్నంతవరకు ప్రధాని ఇందిరా గాంధీ దేశంలోని పేద ప్రజల ఆశలు, ఆశయాలు, విశ్వాసాలకు పట్టుకొమ్మగాఉన్నారు కాని ఢిల్లీలోని అభివృద్ధి నిరోధక బృందం దుష్ప్రభావానికి గురియై నప్పటినుండి ఆమె పేద ప్రజలకు దూరం కాజొచ్చినదని, తన రక్తబంధువు నొకరిని గద్దె నెక్కించడానికై జనరల్ ఎన్నికలను ఏడాది పాటు వాయిదా వేశారు; తగ్గు ముఖం పట్టిన వినియోగ వస్తువుల ధరలు దీని ఫలితంగా తిరిగి పెరగనారంభించాయి" అని శ్రీ చౌదురి అన్నారు. "తన బాధ్యతను తప్పించుకునేందుకై ఆమె కమ్యూనిస్టుపార్టీపై విరుచుకపడ్డారు. ఆమె రెండు రోజులు గడవగానే తిరిగి దీనికి వచ్చాక్కాన పడ్డారు." అని ఆయన అన్నారు.

కమ్యూనిస్టుపార్టీపై ఢిల్లీలో విమర్శలు వినవస్తున్నాయికాబట్టిఅవాంతరాన్నయినా ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉండాలని పార్టీ పైన పశ్చిమబెంగాల్ అవసరమైతే వచ్చే ఏప్రిల్ కార్యకర్తలకు శ్రీ చౌదురి వివరించారు. ప్రజలకు కమ్యూనిస్టుపార్టీ సేవచేయకుండా నిరోధించడానికై ఏమయినా చేయవచ్చు; జైలులో పెడతామని బెదరించవచ్చు కాని ఎలా ప్రతిఘటించాలో చివరి వరకు ఎలాపోరాడాలో కమ్యూనిస్టుపార్టీకి తెలుసు "అని శ్రీ చౌదురి ప్రకటించారు.

పార్టీ మండల కార్యదర్శి శ్రీ బృందావన్‌ముదులి యువజనకాంగ్రెస్ కార్యక్రమాలను ఈ సమావేశంలో నిశితంగా విమర్శించారు. ఈ విందులో దాదాపు రెండువందల మంది పాల్గొన్నారు. స్థానిక బ్లాక్‌డెవలప్‌మెంట్ ఆఫీసరు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నట్టు తెలిసింది.

తిరుపతి హుండీలో లక్షా 25 వేలు

తిరుపతి, జనవరి 15 (సమాచార్)

తిరుమలేశుని హుండీలోనిన్నసంక్రాంతి దినాన ఎవరో అజ్ఞాతభక్తుడు లక్ష పాతిక వేల రూపాయల నోట్లకట్టవేసారు. దేవస్థానం అధికారులు హుండీలో సొమ్ము లెక్కపెడుతున్నపుడు ఈ కట్ట కనిపించింది. ఈ కట్టలో వేయిరూపాయలనోట్లు. వందరూపాయల నోట్లు ఉన్నాయి.

700 కిలోల తిరుపతి బంగారం అమ్మకం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 15

గత ఐదేళ్ళుగా తిరుమల, తిరుపతి దేవస్థానంలో నిల్వఉన్న 700 కిలోగ్రాముల బంగారాన్ని బొంబాయి మార్కెట్‌లో ఇపుడు అమ్ముతున్నట్టు దేవస్థానం ఎగ్జిక్యూటివ్ అధికారి శ్రీ పి.ఎస్. రాజగోపాల రాజు నేడిక్కడ వెల్లడించారు. ఈ బంగారం విలువ మూడు నాలుగుకోట్ల రూపాయలని ఆయన చెప్పారు.

కిలో 50 వేల రూపాయల వంతున ఇటీవల 120 కిలోల బంగారాన్ని అమ్మినట్టు శ్రీ రాజు వివరించారు. మిగిలినది కూడా చెండర్లు పిలవడంద్వారా, వేలం ద్వారా త్వరలోనే అమ్మనున్నట్టు ఆయన చెప్పారు.

చంద్రగిరి నుండి తిరుమల కొండపైకి రోప్‌వే నిర్మించే అంశాన్ని దేవస్థానం అధికారులు పరిశీలిస్తున్నారని ఆయన చెప్పారు. ఈరోప్‌వే నిర్మాణానికి సాంకేతికసహాయం అందజేయాలని ఐక్యరాజ్యసమితి నిపుణులను కోరినట్టు ఆయన వెల్లడించారు. తిరుమలలో దేవస్థానం వారు కాకుండా బయటివారు లడ్డూలు అమ్మకుండా చర్యలు గైకొన్నట్టు ఆయన చెప్పారు.

వాతావరణం

హైదరాబాద్, జనవరి 15

నగరంలో నేడు రికార్డయిన గరిష్ఠ ఉష్ణోగ్రత 29 డిగ్రీల సెంటిగ్రేడ్. కనిష్ఠ ఉష్ణోగ్రత 15 డిగ్రీల సెంటిగ్రేడ్. గాలిలో తేమ 29 శాతం.

రాత్రి ఉష్ణోగ్రత పెరగవచ్చు.

ప్రాజెక్టుల నిర్మాణ వ్యయం తగ్గించాలని ఇంజనీర్లకు ముఖ్యమంత్రి సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 15

వివిధ ప్రాజెక్టుల నిర్మాణంలో అనవసర వ్యయాన్నితొలగించి రక్షువ ఖర్చుతో ఎక్కువ ఫలితాలు కనిపించే పద్ధతులను ఇంజనీర్లు రూపొందించాలని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు కోరారు.

ఇంజనీర్ల సంస్థ రాష్ట్రశాఖ 39వ వార్షిక సమావేశాలకు ముఖ్యమంత్రి నేడు ప్రారంభోత్సవంచేస్తూ పైవిధంగాఅన్నారు. ఒక ప్రాజెక్టు మీద పెట్టేపెట్టుబడి ఆ ప్రాజెక్టువల్ల మనకు దక్కే ప్రయోజనాలకు అనువుగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. నీటి పారుదల ప్రాజెక్టులవ్యయం పెరగకుండా చూసే బాధ్యత ఇంజనీర్లదని ఆయన అన్నారు.

రాష్ట్రంలోని సివిల్ ఇంజనీరింగ్ పట్టభద్రులందరికీ ఉద్యోగాలు లభించాయని శ్రీ వెంగళరావు చెప్పారు. శ్రీప్రగతిని జరుగుతున్న పారిశ్రామికీకరణవల్ల మెకానికల్ ఇంజనీర్లకుకూడా మంచి అవకాశాలు ఉండగలవని ఆయన ఆశాభావం వెలిబుచ్చారు. రాష్ట్రంలో జలవిద్యుచ్ఛక్తి, థర్మల్ విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి విస్తృతమయిన అవకాశాలున్నాయని ఆయన అన్నారు. వచ్చే ఏడాది విద్యుచ్ఛక్తి రంగానికి 140 కోట్లు. వీటి పారుదల పథకాలకు 107 కోట్లు హెచ్చింపనున్నట్టు ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు ప్రారంభోత్సవం గావించారు.

ఇంజనీర్లసంస్థ నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి శ్రీ వెంగళరావు బహుమతులను పంచిపెట్టారు. ఈకార్యక్రమానికి చీఫ్‌ఇంజనీర్స్ సంస్థ అధ్యక్షుడు అయిన శ్రీ జె. ఎ. ముర్రే అధ్యక్షత వహించారు. ప్రొఫెసర్ హెచ్.ఎస్. శేషగిరిరావు మొదట స్వాగతంచెప్పారు. కార్యదర్శి శ్రీ ఎం. గోవిందయ్య వందనసమర్పణ చేసారు.

పేదల వసతులకు విదేశాలలో గిరాకీ

మద్రాసు, జనవరి 15 (సమాచార్)

స్థానికంగా పేదలో తయారుచేసే దర్శిచర్, ప్యాన్సీవస్తువులకు విదేశాలలో గిరాకీ ఎక్కువగా ఉంది.

స్వాగతద్వారాల పట్ల సంజయ్ విముఖత

న్యూఢిల్లీ, జనవరి 15 (సమాచార్)

తన పర్యటన సందర్భంగా జైపూర్‌లో పెద్ద ఎత్తున స్వాగత ద్వారాలు ఏర్పాటు చేయడాన్ని శ్రీ సంజయ్ గాంధీ వ్యతిరేకించారు. ఇటువంటి ఏర్పాట్లు తనకు ఇష్టం లేదనీ, ఇదే విధంగా జరిగితే తాను పర్యటన విరమించుకొనవలసి వస్తుందనీ ఆయన సూచించారు. శ్రీ సంజయ్ గాంధీ ఈ నెల 16న జైపూర్ సందర్శించవలసి ఉంది.

విమాన ప్రమాదంలో 22 మంది మృతి

స్టాక్‌హోమ్, జనవరి 15

స్వీడిష్ విమానప్రమాదంలో 22 మంది మరణించారు.

వై. బి. చవాన్ బుకారెస్ట్ చేరిక

బుకారెస్ట్, జనవరి 15 (సమాచార్)

విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేటి సాయంత్రం ఇక్కడకు వచ్చారు. భారత రుమేనియా దేశాల మధ్య సదవగాహనను సహకారాన్ని పెంపొందించే విషయమై ఆయన రుమేనియా విదేశాంగ మంత్రి మైకో కెస్కూరోతో ఇరు నాయకులలోనూ చర్చిస్తారు. శ్రీ చవాన్ రుమేనియాను సందర్శించడం ఇదే ప్రథమం.

లావోస్ అధ్యక్షునికి ఢిల్లీలో విడ్కోలు

న్యూఢిల్లీ, జనవరి 15 (సమాచార్)

లావోస్ అధ్యక్షుడు సౌపానూ వాంగ్ ఢిల్లీలో వివిధ నాయకులతో జరిపిన చర్చల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు.బహిరంగా దాడుకు బయలుదేరివస్తూ ఢిల్లీ విమానాశ్రయం వద్ద ఆయన ఈ మేరకు ఒక ప్రకటనను విడుదలచేశారు.

సముద్రంలో 2 వందల మైళ్ళదాకా భారతదేశ ఆర్థిక మండలం

న్యూఢిల్లీ, జనవరి 15

తీరం నుండి సముద్రంలో రెండు వందల మైళ్ళ వరకు భారతదేశపు ఆర్థిక మండలంగా ప్రభుత్వం నేడు ప్రకటించినది. ఈ ఆర్థిక మండలంలో చేపలు పట్టడం, చమురు, సహజవాయువు, ఖనిజాలు, రసాయనాలు, జలచరాల విషయం ఇతరత్రానూ భారతదేశానికి సర్వహక్కులు ఉంటాయి.

కేంద్ర ప్రభుత్వం జారీచేసిన రెండు ఉత్తర్వులద్వారా ఈ పరిధులను ప్రకటించారు.

భారతప్రభుత్వం నుండి అధికారపత్రం కాని లైసెన్స్ కాని లేనిదే ఎవరూ ఈ ప్రాంతంలో అన్వేషణ జరుపకూడదు.

ఇదరు పాక్ పంజాబ్ మంత్రులు బర్తరఫ్

న్యూఢిల్లీ, జనవరి 15

పాక్ ఆక్రమిత పంజాబ్ మంత్రులు సాదత్‌ఖాన్, మహమ్మద్‌అక్బర్‌ఆను పదవి నుండి తొలగించినట్లు పాకిస్థాన్ రేడియో ప్రకటించినది.

పరక్కా సమస్యపై ఢిల్లీలో 21న చర్చలు

ఢాకా, జనవరి 15 (సమాచార్)

పరక్కా సమస్యపై భారతబంగ్లాదేశ్ మధ్య మంత్రుల స్థాయిలో జరుగుతున్న చర్చలు నేడిక్కడ వాయిదా పడ్డాయి.

చర్చలు ఈ నెల 21వ తేదీన ఢిల్లీలో కొనసాగుతాయి.

చర్చలు వాయిదా పడినట్టు శ్రీ జగజీవన్‌రామ్ విలేకరులకు చెప్పారు.

భారత బంగ్లాదేశ్ ప్రతినిధులు నేటి ఉదయం 50 నిముషాలు సేపు, సాయంత్రం గంటా 45 నిముషాలుసేపు సమావేశమై చర్చలు జరిపారు. అనంతరం రాత్రి సమావేశమై చర్చలు కొనసాగించారు.

భారతప్రతినిధివర్గానికి శ్రీ జగజీవన్‌రామ్, బంగ్లాదేశ్ ప్రతినిధివర్గానికి రియర్ అడ్మిరల్‌ఖాన్ నాయకత్వం వహిస్తున్నారు. శ్రీ జి. పార్థసారథి జె. ఎస్. మెహతా, శ్రీ జగజీవన్‌రామ్‌కు చర్చలలో సహాయపడుతున్నారు.

చర్చలు నిన్న ప్రారంభమైనాయి.

చర్చలు ప్రధానమట్టానికి చేరుకున్నాయని అడ్మిరల్‌ఖాన్ నిన్న చెప్పారు.

సైనికాధికారుల సర్వీసు రెండు యేళ్ళ హెచ్చింపు

న్యూఢిల్లీ, జనవరి 15

రాజధాని పెరేడ్ గ్రౌండ్స్‌లో సైనిక దినోత్సవం కవాతులో గౌరవ వందనం స్వీకరించిన అనంతరం సైనికసిబ్బంది ప్రధానాధికారి జనరల్ రైనా ప్రసంగిస్తూ సైనికులకు కొత్త సౌకర్యాలను ప్రకటించారు.

కొందరు సైనికాధికారులకు సర్వీసు రెండేళ్ళుపెంచినట్టు సైనికులకు గృహవసతి కల్పనలో పురోభివృద్ధి సాధించినట్టు ఆయన ప్రకటించారు.

ప్రజాసమస్యలఅవగాహనకై కాంగ్రెసువాదులకు ఉద్బోధ

హైదరాబాద్, జనవరి 15 (సమాచార్)

కాంగ్రెస్‌వాదులు ప్రజలలో కలిసి పని చేస్తూ వారి సమస్యలను ఆకళింపు చేసుకొని ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. బి. రాజు నేడిక్కడ ప్రదేశ్ కాంగ్రెస్ స్థాయిలోఏర్పాటు చేసిన గగన్ మహల్ అసెంబ్లీ నియోజకవర్గ రాజకీయ శిక్షణ శిబిరంలో ప్రసంగిస్తూ ఉద్బోధించారు.

హైదరాబాదు నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న రాజకీయ శిక్షణ శిబిరానికి ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు ప్రారంభోత్సవం గావించారు.

దేశానికి రాజకీయ స్వాతంత్ర్యాన్ని సముపార్జించడమేగాక ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించడానికికూడా పోరాడుతున్నకాంగ్రెస్ మహాసంస్థ చరిత్రను కాంగ్రెస్ వాదులందరూ సంపూర్ణంగా అవగాహన చేసుకోవాలని శ్రీ వి. బి. రాజు కోరారు. శ్రీ రాజు అఖిలభారత కాంగ్రెస్ కమిటీ విభాగమైన సాంఘిక పరిశోధనాధ్యయనాలు జాతీయ సర్వస్థ చైరెక్టరుకూడా.

స్వతంత్ర భారత నిర్మాత మహాత్మా గాంధీ, ప్రజాస్వామిక సోషలిస్ట్ భారత నిర్మాత జవాహర్‌లాల్‌నెహ్రూ దేశ ప్రజ

(మిగతా 2వ పేజీలో)

సి. డి. పథకంపై సి. పి. ఐ. విమర్శ

బెంగుళూర్, జనవరి 15 (సమాచార్)

నిర్బంధ డిపాజిట్ పథకం కార్మికుల జీవన ప్రమాణాలను ప్రత్యక్షంగా దెబ్బతీస్తున్నదని సి. పి. ఐ కేంద్ర కార్యవర్గం నేడొక తీర్మానంలో పేర్కొన్నది.

సి.పి.ఐ. వైఖరి

బెంగుళూరు, జనవరి 15 (సమాచార్)

సంజయ్‌గాంధీ పంచసూత్ర పథకాన్ని సి.పి.ఐ. వ్యతిరేకించాలని నిర్ణయించినట్టు అభిజ్ఞవర్గాలు చెప్పగా సమాచార్ ఒక వార్త ప్రచురించినది. ఐతే వాక్ఐచేయగా ఈ వార్తకు గట్టి ఆధారాలు లభించలేదు.

వాణిజ్య బ్యాంకుల కొత్త డిపాజిట్లలో 49 శాతం రిజర్వు బ్యాంక్‌లో జమ

బొంబాయి, జనవరి 15

వాణిజ్య బ్యాంకులలో జనవరి 14 నుండి ఏప్రిల్ ఒకటవ తేదీ వరకు పెరిగే డిపాజిట్‌మొత్తాలలో దాదాపు సగందాకా రిజర్వు బ్యాంక్‌లో జమచేయవలసి ఉంటుంది.

ఈ నెల 13న రిజర్వు బ్యాంక్ ప్రకటించిన పరపతి విధానంపై వాణిజ్య బ్యాంకులకు శ్రీ ఆర్.కె. హూరి వ్రాసిన లేఖలో ఈ అంశాలు వెల్లడైనాయి.

ఈ రకంగా వాణిజ్య బ్యాంకులుచేసిన డిపాజిట్లపై రిజర్వుబ్యాంక్ ఐదున్నర శాతం వడ్డీచెల్లిస్తుంది.

ఈ రకంగా చేయవలసిన డిపాజిట్ల మొత్తం ఏవిధంగానూ తగ్గరాదని, వ్యవస్థపైన పడ్డదాట్లు అవసరమైతే వచ్చే ఏప్రిల్ 9వ తేదీలోగా పూర్తికావాలని బ్యాంకులను ఆదేశించారు.

ఇప్పటివరకు అమలులో ఉన్న విధానం ప్రకారం బ్యాంకులు తమ డిపాజిట్లలో 39 శాతాన్ని పెట్టుబడులు, రిజర్వు నిధులుగా కేటాయించాలి. కొత్తగా రిజర్వుబ్యాంక్ విధించిన అంక ప్రకారం కొత్త డిపాజిట్లలో మరో ఐదిశాతం రిజర్వు బ్యాంక్‌లో జమచేయాలి. అనగా మొత్తం 49 శాతం మొత్తాన్ని బ్యాంకులు వరపతి సౌకర్యాలకై వినియోగించడానికి వీలుండదు.

ఆర్థిక వ్యవస్థపై ద్రవ్యోల్బణ ఒత్తిడులను అదుపులో పెట్టడానికై రిజర్వుబ్యాంక్ ఈ చర్యలు గైకొన్నది.

విమల్ ఆధరైజ్డ్
రిటైల్ షాపు తెరవండి
మీ వ్యాపారాభివృద్ధికి ఇది ఒక గొప్ప అవకాశం

దేశ విదేశాలలో పేరెన్నికగన్న విమల్
సూటింగ్సు, షర్టింగ్స్, చీరలు, డ్రెస్ మెటీరియల్సు
అమ్మేందుకు మీరు ఒక కొత్త విమల్ ఆధరైజ్డ్ రిటైల్ షాపు తెరవగానే:

- మీ పెట్టుబడి ఎక్కువ లాభాల నిస్తుంది.
- 40 దేశాలకు పైగా దిగుమతి చేసుకుంటున్న విమల్ ఎక్స్‌పోర్టు క్వాలిటీ బట్టలను మీరు అమ్మగలుగుతారు.
- ఇంతేకాక, భారతదేశంలోని అత్యంత విశ్వసత శ్రేణి గల్గిన విమల్ సింథెటిక్ మరియు బ్లెండెడ్ బట్టలను మీరు అతి సునాయాసంగా అమ్మగల్గుతారు. ఎందుకంటే విమల్ బట్టలు ఇప్పటికే దేశమంతటా చాలా ప్రసిద్ధి చెంది ఉండటంవలన.

అనువైన ప్రదేశంలో ఓ చక్కని షాపు. ఆపైన, మీకు బట్టల వ్యాపారంలో పూర్వానుభవం ఉంటే, ఇంకా మంచిది.

మీ షాపు అడ్రసు, బట్టల విక్రయంలో మీకున్న అనుభవం, మీ బాంకు రిఫరెన్సులు, వగైరా వివరాలతో, ఈ క్రింది వారికి వెంటనే రాయండి, లేదా సంప్రదించండి.

విమల్ ఆధరైజ్డ్ రిటైల్ షాపు తెరవటానికి మీకు కావాల్సిందల్లా—

ఏజంటు:
జూలూరి వీరేశలింగం
జూలూరి మేంషన్,
జనరల్ బజారు, పోస్టు బాక్సు 1615
సికింద్రాబాదు 500 003

VIMAL®
A RELIANCE PRODUCT

భారతదేశంలోని అత్యంత విశ్వత శ్రేణిగల సింథెటిక్ బట్టలు

పంచాంగం

ఆదివారం, జనవరి 16

స్వస్తిశ్రీ దాంద్రమాన నలనామ సంవత్సర పుష్య కృష్ణ ద్వాదశీ రాత్రి గం. 8-04 నిముల వరకు తదుపరి త్రయోదశీ. అనూరాధ ఉదయం గం. 8-46 నిముల వరకు తర్వాత జ్యేష్ఠ వర్జ్యం మధ్యాహ్నం గం. 2-55 నిముల నుండి గం. 4-28 నిముల వరకు.

దినమంతయూ సర్వసాధారణముగా అశుభము.

ఉదయము ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ, స్వీకృతులేవనకూ క్రీడారంగసంబంధ విషయములకూ శుభము కాదు.

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపారపు ఒప్పందములకూ, బహిరంగ సభలకూ శుభముకాదు.

వ్యాపారరంగం:- వెండి బంగారములు స్టాకులు. షేర్ల రర తగ్గును. నూనెలు, నూనెగింజలు, వ్రత్తి, జనవరి యదాతథముగా మరియును.

ఆంధ్రభూమి

ఆదివారం, జనవరి 16

చైనాలో రాజకీయ పరిణామాలు

చైనాలో రాజకీయ పరిణామాలు అక్కడి ప్రజల స్వవిషయం:- ఆదేశం అంతరంగిక వ్యవహారాలు ఒక రకంగా మనకనవసరం:- ఐనప్పటికీ చైనామన పొరుగు దేశం కనక అక్కడి పరిణామాలపట్ల మనంపూర్తిగా నిర్లిప్తంగా ఉండలేము:- మావో సేటుంగ్ మరణానంతరం అక్కడ హువా కువా ఫెంగ్ అధికారంలోకి వచ్చారు:- ఆయన తన పదవిని సుస్థిరం చేసుకున్నట్లే బాహ్య దృష్టికికనిపిస్తున్నది. మరొక విధంగా పరిశీలిస్తే అక్కడ రాజకీయ సుస్థిరత కొరవడిందనుకోవాలి:- చైనాలోని మొత్తం 29 రాష్ట్రాలలో హూడవ వంతు కల్లోలితంగా ఉన్నట్లు వార్తలు వెలువడుతున్నాయి:- మొత్తం మీద చైనాలో ఏక సమయంలో రెండు విభిన్నఉద్యమాలు నడుస్తున్నాయి:- మావో సేటుంగ్ భార్య చియాంగ్ చింగ్. ఆమె సహచరులు ముగ్గురు, ఈ నలుగురినీ కలిపి "దుష్టచతుష్టయం" అని హువా వర్గం అభివర్ణిస్తున్నది:- ఆ దుష్టచతుష్టయం పక్షాన తీవ్రవాదులు ఉద్యమాలునడుపుతున్నారు:- అదే సమయంలో మితవాదులు వేరొక ఉద్యమాన్ని ఉధృతం చేశారు:- టెంగ్ సియో-పింగ్ అనే నాయకుడిని తిరిగి ప్రభుత్వంలోకి తీసుకురావాలని హువామీద ఒత్తిడి తీసుకువస్తున్నారు:- టెంగ్ అనుకూల వర్గాలవారి ఉద్యమం ఈమధ్య గట్టిగా పుంజుకుంటున్నదని వినికిడి:- పెకింగ్‌లోనూ, ఇతర నగరాలలోనూ గోడపోస్టర్ల ద్వారా రాజకీయోద్యమాలు నడుస్తూంటాయి:- కమ్యూనిస్టు చైనాలో అదొక ప్రత్యేకత:- ముఖ్యంగా ఒక వారంరోజుల నుండి టెంగ్ అనుకూల ఉద్యమం ప్రజాబలాన్ని సంతరించుకుంటున్నదట:- దుష్టచతుష్టయం ప్రస్తుతం నిర్బంధంలో ఉన్నారు కనక వాళ్ళ ఆటకట్టినట్లే లెక్క:- వాళ్ళకు ఎటువంటి శిక్ష విధించాలో హువా ఇంకా నిర్ణయించుకోలేదు:- బహుశా ఒక నిర్ణయానికి రావడం కూడా సులభంకాదు:- మొత్తంమీద తీవ్రవాదులకు శృంగభంగమైంది కనుక సోషలిస్టు ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించి టెంగ్‌ను అధికారంలోకి తీసుకురావాలనే నినాదాలతో కూడిన పోస్టర్లు పెకింగ్‌లో ఈ మధ్యపుంఖానుపుంఖంగా వెలువడుతున్నాయి:- నిజంగా ఇది చైనా రాజకీయ చరిత్రలో ఒక అపూర్వ ఘట్టం:- ఇలాంటి అనుభవం చైనా ప్రజలకు ఇదివరకులేదు:- చైనా కమ్యూనిస్టు పార్టీలో ఒక బలీయమైన వర్గం టెంగ్ రాజకీయపునరావాసం గురించి గట్టిగా పట్టుబట్టడమే కాక ప్రజాభిప్రాయాన్ని బాహాటంగా సమీకరిస్తున్నది:- ఈ ఒత్తిడి నిహువా ఎంతకాలం తట్టుకోగలరో చూడవలసి ఉంది.

ఒక యదార్థాన్ని కాదనలేము:- చైనా రాజకీయాలలో టెంగ్‌కు ఒక విలక్షణమైన స్థానం ఉంది:- అంతవరకూ ఖాయం:- ప్రస్తుతానికి హువా అధికారంలో గట్టిగా నిలదొక్కుకున్నట్లే కనబడినా, ఆయన వ్యవహరిస్తున్న తీరులో కొంత తడుములాట కనిపిస్తున్నది:- ఉదాహరణకు ప్రధాని పదవిలో ఆయన ఇంకా ఎవరినీ నియమించలేదు:- ఆ పదవిని కూడా తానే నిర్వహిస్తున్నారు:- టెంగ్‌ను ప్రధానిగా నియమించాలని పార్టీలో ఒక వర్గం గట్టిగా పట్టుబట్టుతున్నది:- నిజానికాయన ఉన్నతశ్రేణి నాయకుడు:- కొన్ని సంవత్సరాల క్రితం సాంస్కృతిక విప్లవం పేరిట మావో భార్య చియాంగ్ చింగ్ సృష్టించిన అరాచకంవల్ల టెంగ్ కొంతకాలం అజ్ఞాతవాసం అనుభవించారు. ఆ తరువాత అప్పటి ప్రధాని చౌఎన్-లై నేర్పుగా టెంగ్‌ను మళ్ళీ వెలుగులోకి తీసుకొనివచ్చి ఉపప్రధాని చేశారు. వెంటనే మళ్ళీ పటం తలక్రిందులైనది. చౌ మరణానంతరం హువా చిత్రంగా ప్రధాని పదవిలోకి వచ్చి టెంగను తిరిగి అజ్ఞాతవాసానికి పంపించివేశారు:- అప్పట్లో తీవ్రవాదుల ప్రాబల్యం ఎక్కువగాఉండేది. వాళ్ళుశుష్కమైన సిద్ధాంతాలకిఅధికప్రాధాన్యమిచ్చితమ వ్యతిరేకులందర్నీ "బూర్జువా"లుగాముద్రవేసేవారు:- టెంగ్ క్రియావాది:- ఆయన తరచు "పిల్లి తెల్లగా ఉంటేనేమి, నల్లగా ఉంటేనేమి, ఎలకల్ని పట్టగలగాలి:- అంతే మనకు కావలసింది" అని చమత్కరిస్తూఉండేవారట:- అనగా శుష్క- సిద్ధాంతాలకంటె ఫలితాలు ఎక్కువ ముఖ్యమని ఆయన భావం:- హువా కూడా మితవాది:- రాజకీయాలలో మధ్యేమార్గం శ్రేయస్కరమని ఆయన విశ్వాసం:- ఆ మేరకు ఆయనకూ, టెంగ్ కూ మనసులు కలుస్తాయి:- ఐతే ప్రస్తుతం తీవ్రవాదుల ఉద్యమం వచ్చిపడిందికనక దాన్ని మొదట అణచివేసి, అటుతరువాత టెంగ్‌ను ఏదోవిధంగా ప్రభుత్వాధికారంలోకి తీసుకు రావచ్చునని హువా భావిస్తూండవచ్చును:- నడుస్తున్న పరిణామాలను బట్టిచూస్తే టెంగ్‌ను పూర్తిగా ఉపేక్షించడం హువాకు సాధ్యం కాదనిపిస్తున్నది:-

రషీద్ అహమద్ సిద్దికీ కాలధర్మం

అలీగఢ్, జనవరి 15

ప్రముఖ పండితుడు, ఉర్దూ కవి రషీద్ అహమ్మద్‌సిద్దికీ నేడిక్కడ మరణించారు. ఆయన వయస్సు 84 సంవత్సరాలు.

ఆశాభోంస్లే ఇంటిలో చోరీ

బొంబాయి, జనవరి 15 (సమాచార్)

ప్రముఖ హిందీ నేపథ్యగాయని శ్రీమతి ఆశాభోంస్లే ఇంటిలో నిన్న లక్ష రూపాయల విలువైన నగలు, నగదు, వజ్రాలుపొదిగిన కొన్ని ఆభరణాలు ఎవరో అపహరించారు. ఆమె కోడలు తన్మయ్ చోరీ విషయమై పోలీసులకు ఫిర్యాదుచేశారు.

ఆశాభోంస్లే కొడుకు, కోడలు నిన్న సాయంత్రం ఏదో పనిమీద బయటకు వెళ్ళినప్పుడు ఈ దొంగతనం జరిగినట్టు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు బయటకు వెళ్ళినపుడు ఇంటిలో కొత్తగా పనిలో పెట్టుకున్న వంటమనిషి ఒక్కతే ఉన్నది. తిరిగి వచ్చేసరికి అలమరా తెరవబడి నగలు, డబ్బు అదృశ్యమయ్యాయి. ఆ వంటమనిషి కూడా కనిపించడంలేదని పోలీసులు చెప్పారు.

డీలర్‌షిప్ సొమ్ము కాజేసిన ఐదుగురి అరెస్టు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 15

నగరంలో మోసం, నిధులదుర్వినియోగం దొంగలెక్కలవంటి నేరాలకు పాల్పడిన ఐదుగురు వ్యక్తులను కేంద్ర నేరపరిశోధక విభాగం వారు నిన్న అరెస్టు చేశారు.

ఆదోగ్యాస్ ఫ్యాక్టరీలో ఇంకా ఉత్పత్తి కానిరకం గ్యాస్‌కు అక్రమంగా డీలర్‌లను చేర్చుకొని, వారివద్ద 10లక్షల 59వేల రూపాయలదాకా డీలర్‌షిప్ సొమ్ము వసూలుచేసి ఆ డబ్బును కంపెనీ తాలూకు బ్యాంక్ అకౌంట్‌లో చూపకుండా మాయం చేసి కాజేసిన నేరానికిగాను నిందితులను అరెస్టు చేశారు.

అరెస్టయిన నిందితులపేర్లు: సత్యనారాయణశర్మ, ఆర్. గోపాలరెడ్డి, ఎస్. నటరాజన్, ఎం. ఈశ్వరరెడ్డి, పి. కృష్ణారావు అని పోలీసులు తెలియజేశారు. కేసు దర్యాప్తు జరుగుతున్నది.

పోలీస్ వనులు

చెరకువారు వాట్లు

చెరకు నాటే ప్రాంతాలలో నారు పోసి పెంచి నాటే క్రొత్త పద్ధతిని అనుసరించవచ్చు. ఈపద్ధతిని అనుసరించుటవల్ల హెక్టారుకు సుమారు నాలుగు టన్నుల చెరకు విత్తనాన్ని అదా చేసుకోవటానికి వీలౌతుంది. యాభైఎకరపు మీటర్ల నారుమడిలో పెంచిన నారు ఒక హెక్టారులో నాటటానికి సరిపోతుంది. ఆరోగ్యవంతమైన తోటల నుండి ఒకే మొలక కలిగి చెరకు ముచ్చెలను తయారు చేసుకొని నాటేముందు విత్తనాన్ని పాయింట్ ఒకటిశాతం అరిటాన్ ద్రావణంలో పది నిమిషాల పాటు ముంచివుంచి తరువాత నాటాలి. హెక్టారుకు సుమారు రెండు టన్నుల చెరకు విత్తనం అవసరమౌతుంది. యాభై ఎకరపు మీటర్ల నారుమడిలో సుమారు ముప్పై వేల విత్తనపు చెరకు ముచ్చెలు అవసరమౌతాయి. చెరకు మొక్కలకు మూడు లేక నాలుగు వారాల వయస్సు వచ్చిన తరువాత మొక్కలను జాగ్రత్తగా నారుమళ్ల నుండి తీసి నాటటానికి ఉపయోగించవచ్చు. ముందుగా పదునైన కత్తితో పై భాగపు ఆకులను కోసివేసి, మొక్కలను పాయింట్ ఒకటిశాతం అరిటాన్ ద్రావణంలో కొంచెంసేపు వుంచి తరువాత నాటాలి. క్రొంచి పద్ధతిలో నాటే తోటలకు గాని, చదునుగా వేసే తోటలకు గాని, ఈ నాటును ఉపయోగించవచ్చు. దాళ్లమధ్య 90 సెంటీమీటర్లు, దాళ్లలో మొక్కల మధ్య 60 సెంటీమీటర్ల దూరం వుంచి నాటాలి. హామూలు చెరకు రకాలైతేను, ఇతర కారణాలవల్లను పొలంలో మొక్కల మధ్యదూరాన్ని నలభై ఐదు సెంటీమీటర్ల వరకు తగ్గించవచ్చును. నాటిన తరువాత పది రోజులకు మొక్కలను పరిశీలించి చూసి చనిపోయిన మొక్కలను పీకివేసి ఆ ఖాళీలలో క్రొత్త మొక్కలను నాటుకోవాలి. మొక్కలు స్థిరపడిన తరువాత అంటే:- నాటిన 10, 15 రోజులకు మొక్కలు 5 లేక 6 ఆకులు తొడిగిన తరువాత మొక్కల మొదళ్లవద్ద చిన్నచిన్న గోతులను తీసి ఎరువును వేసి వెంటనే మట్టిని కప్పాలి. ఈ క్రొత్త పద్ధతిలో చెరకును సాగు చేయటంవల్ల హామూలుగా పొందే దిగుబడి కంటే ఎక్కువ దిగుబడిని పొందే అవకాశం వుంటుంది. కనుక ఈ విధంగా చెరకును సాగు చేసే వారు వారికి సమీపంలో వున్న చెరకు పంటకు సంబంధించిన వ్యవసాయ అధికారులను సంప్రదించి. ఈ క్రొత్త పద్ధతిలో చెరకును నాటుకొని తక్కువ ఖర్చులో ఎక్కువ ఆదాయాన్ని పొందవచ్చు.

సౌకర్యాలసద్వినియోగానికి హరిజనులకు మంత్రి హితవు

(ఆంధ్రభూమి విలేకరి)

పెద్దపల్లి, జనవరి 15

వివిధ పథకాలద్వారా ప్రభుత్వం కల్పిస్తున్న విస్తృతమైన సౌకర్యాలను హరిజనులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మార్కెటింగ్, సాంఘిక సంక్షేమశాఖ మంత్రి శ్రీ పి. మహేంద్రనాథ్ కోరారు.

ఇటీవల కరీంనగర్‌జిల్లా గోదావరిఖనిని సందర్శించిన సందర్భంలో ఇక్కడ ఏర్పాటుచేసిన ఒక సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన పైవిధంగాకోరారు. సహకార శాఖ మంజూరు చేసిన పది రిక్షాలను ఆయన హరిజనులకు పంచిపెట్టారు.

ఆర్థిక స్వాతంత్ర్య సాధనకే ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ ఇరవై సూత్రాల ఆర్థిక పథకాన్ని ప్రకటించారని మంత్రి పేర్కొన్నారు.

శ్రీ జి. జనార్దన్‌రెడ్డి తొలుత స్వాగతం పలికారు. జనగామ సర్పంచ్ శ్రీ జి. జనార్దన్‌రెడ్డి వందన సమర్పణ చేసారు.

విధానసభ సభ్యుడు శ్రీ జి. ఈశ్వర్, పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎం. తులసీరాం, కార్మిక నాయకులు శ్రీయుతులు శ్రీనివాసమూర్తి, రఘురాములు, నర్సింగరావు, రామకృష్ణ, అమరేంద్రదాబు, యువజన కాంగ్రెస్ నాయకులు శ్రీయుతులు మల్లేష్, కాశీనాథ్, భద్రయ్య మొదలగువారు కూడా సమావేశంలో ప్రసంగించారు.

ఈ ప్రాంతంలో అభివృద్ధి పథకాలు ఇరవైసూత్రాల ఆర్థికకార్యక్రమంఅమలు పురోగతిని మంత్రి సమీక్షించారు. ఈకార్యక్రమానికి స్థానిక అధికారులు, అనధికారులతో పాటు పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎం. తులసీరాం, విధానసభ సభ్యుడు శ్రీ జి. ఈశ్వర్ కూడా హాజరైనారు.

పెద్దపల్లిప్రాంతంలో ఇంతవరకుభూములు లేని పేదలకు 5 వేల ఎకరాల భూమిని పంచిపెట్టినట్లు రెవిన్యూ అధికారులు తెలిపారు. సమావేశంలో కనీసవేతనాల చట్టం అమలు, వెట్టిదాకిలీ నిర్మూలనపంటి ప్రధాన అంశాలను కూడా చర్చించారు.

మంత్రి జనగామ హరిజనవాడను సందర్శించారు. గోదావరి జలాలలో 50వేల రూపాయల ఖర్చుతో నిర్మించిన బాలల హాస్టల్ భవనానికి ప్రారంభోత్సవం జరిపారు.

పెక్కు ఇళ్లలో చోరీ చేసిన ఇద్దరి అరెస్టు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 15

1976 నవంబర్, డిసెంబర్ నెలలలో నగరంలో పెక్కు ఇండ్లలో చోరీలకు పాల్పడిన ఇద్దరు దొంగలను నేరపరిశోధక విభాగం పోలీసులు నిన్న అరెస్టు చేశారు. కె. స్వామిదాస్(నల్లగొండ), వెంకటరెడ్డి (కరీంనగర్ జిల్లా) అనే ఈ ఇరువురు దొంగలు జీరా, ముషీరాబాద్, చప్పల్ బజార్‌వంటి ప్రదేశాలలో ఇంటి తాళాలు పగులగొట్టి ట్రాన్సిస్టర్లు, పాత్రలు, బట్టలు చోరీ చేసేవారని పోలీసులు చెప్పారు.

ఇద్దరి వద్ద మొత్తం 10 వేల రూపాయల దొంగసొత్తును స్వాధీనం చేసుకున్నారు.

దర్యాప్తు కొనసాగుతున్నది.

ఎగ్జిబిషన్‌లో మార్కెటింగ్ శాఖ స్టాల్ ప్రారంభం

హైదరాబాద్, జనవరి 15

ఇక్కడ జరుగుతున్న పారిశ్రామిక ప్రదర్శనలో మార్కెటింగ్ శాఖ, హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ల కమిటీ ఏర్పాటుచేసిన స్టాల్‌కు మంత్రి శ్రీ పి. మహేంద్రనాథ్ నేడు ప్రారంభోత్సవం చేసారు. ప్రధాని ఆర్థిక కార్యక్రమం మేరకు శాఖ గైకొంటున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ఈ స్టాల్‌లో ప్రదర్శిస్తున్నారు.

ఈ కార్యక్రమానికి ఆహార, వ్యవసాయశాఖ కార్యదర్శి శ్రీ ప్రకాశ్‌రెడ్డి, మార్కెటింగ్‌శాఖ ఇన్‌చార్జి డైరక్టర్ శ్రీ వి. భూషణం హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్లకమిటీ పర్సన్ ఇన్‌చార్జి శ్రీమహమద్ ఖాసిం, శ్రీ ఎం.ఎ. జలీల్, శ్రీ ఎ. చంద్రారెడ్డి ప్రభృతులు హాజరయ్యారు.

హిమాయత్‌నగర్ ప్రాంతంలో బిచ్చగాని హత్య

హైదరాబాద్, జనవరి 15

హిమాయత్ నగర్‌లో నిన్న ఒక బిచ్చగాని మృతదేహం ఉర్దూహాల్ రోడ్డుప్రక్క గోతిలో పడిఉండగా పోలీసులు కనుగొన్నారు. ఇది హత్య అని అనుమానిస్తున్నారు.

ఈ బిచ్చగాడు వరంగల్‌కు చెందినవాడనీ ఈ ప్రాంతంలో ఆరేళ్లుగా అడుక్కొంటున్నాడనీ తెలిసింది. ముఖంమీద పైగుడ్డ మీద రక్తపు మరకలు ఉన్నాయి.

అతడిపద్దు కూడబెట్టిన డబ్బెదో ఉందని తెలిసి ఎవరో ఈ హత్యకు పాల్పడి డబ్బు దోచుకొని మృతదేహాన్ని గోతిలో మట్టితో కప్పి ఉంటారని అనుమానిస్తున్నారు.

నారాయణగూడా పోలీసులు విన్న శవాన్ని వెలికితీసి శవపరీక్షకు పంపారు.

చలికి చలించని యాత్రికులు

మంథనగర్, జనవరి 15 (సమాచార్)

కుంభమేళాలో పేలాది యాత్రికులు గుడ్డకట్టించే చలిని, పలిగాలులను కూడా లెక్కచేయకుండా రాత్రులు సంగమం తీరంలోని ఇసుక తిన్నెలపై గడుపుతున్నారు.

మొన్న రాత్రి ఇక్కడ ఉష్ణోగ్రత నాలుగు డిగ్రీల సెంటిగ్రేడుకు పడిపోయింది. అంత చలిలోకూడా చాలా మంది రాత్రి అంతా జాగారం చేస్తూ గడిపారు. బట్టలోలేని కొద్దిమంది మాత్రం పడుచలి నేత వస్త్రాలు కప్పుకొని పడుకున్నారు. సంగమంలో స్నానం చేయడానికి ఎదురు చూస్తూ వీళ్ళు చలిలో గడిపారు.

పచ్చేనెల ఉస్మానియా స్నాతకోత్సవం

హైదరాబాద్, జనవరి 16

ఉస్మానియాయూనివర్సిటీ స్నాతకోత్సవం పచ్చేనెల 19వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు యూనివర్సిటీ ఆవరణలోని టాగూర్ ఆడిటోరియంలో జరుగుతుంది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రొఫెసర్ నూరుల్ హసన్ స్నాతకోపన్యాసం ఇస్తారు.

కాంగ్రెస్ కార్యకర్తలకు ముఖ్యమంత్రి సలహా

(1వ పేజీ తరువాయి)

లకు స్వయంసమృద్ధి సాధకమైన సుస్థిర జీవన మార్గాన్ని ప్రసాదించారని శ్రీ రాజు అన్నారు.

విదేశాల వారికి భారతదేశంలో ఉన్న భిన్నత్వమే కన్నిస్తుంది గాని ఏకత్వం కన్పించదు. కాబట్టి మన దేశవాస్తవిక స్వరూపం వారికి బోధపడదని కూడా ఆయన అన్నారు. దేశం పరాయిపాలన కింద ఉన్న కాలం అనగా 1757 మొదలు కొని 1947 సంవత్సరం వరకు మనకు కృష్ణపక్షం వంటిదని శ్రీ రాజు వ్యాఖ్యానించారు.

భారతదేశ ప్రజలలోను, భారతీయ సంస్కృతిలోనూ సంపూర్ణంగా మిళితమై పోయిన మొగలులు మన దేశానికి పరాయి పాలకులు కారని శ్రీ రాజు అన్నారు.

దేశంలో పరాయిపాలనకు వ్యతిరేకంగా ప్రారంభమైన ఆందోళనలకు ఐక్యవేదిక నిర్మించడానికి 1885 సంవత్సరంలో కాంగ్రెస్ మహాసంస్థ ఆవిర్భవించినదని మహాత్మాగాంధీ దేశప్రజల అభీష్టాన్ని గుర్తెరిగి వారిని పనిముట్టైన పంథాలో నడిపించారని ఆయన అన్నారు.

దేశ స్వాతంత్ర్య సముపార్జన కోసం ఆయుధాలు ధరించడానికి ప్రజలు సిద్ధంగా లేరని గ్రహించి స్వాతంత్ర్య పోరాటానికి ఆయన అహింసాయుత ప్రాతిపదికను నిర్మించారని శ్రీ రాజు వివరించారు.

పేదరికం నిర్మూలనకోసం ప్రారంభమైన పోరాటం ఇంకా పరిసమాప్తి చెందలేదని మహాత్మాగాంధీ, జవాహర్‌లాల్ నెహ్రూ గాంచిన కలలు ఇంకా పలించవలసి ఉన్నదని చెబుతూ శ్రీమతి ఇందిరా గాంధీ హయాంలో వారి ఆశయాలసాఫల్యం జరుగగలదని ఆయన తన విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ ఒక రాజకీయ పార్టీకాదు. అదొక ప్రజాఉద్యమం అని శ్రీరాజు వ్యాఖ్యానించారు.

అంతకుముందు ముఖ్యమంత్రిశ్రీజలగం వెంగళరావు శిబిరానికి ప్రారంభోత్సవం గావిస్తూ కార్యకర్తలను తయారు చేయడానికి ఇట్టి శిబిరాలు తోడ్పడుతాయన్నారు. శ్రీ సంజయ్‌గాంధీ నాయకత్వాన వచ్చిన తర్వాత అనేకమంది యువజనులు కాంగ్రెస్ వైపు ఆకర్షితులవుతున్నారన్నారు. ప్రజలెక్కువగా అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనేటట్లు చేయడం అవసరమన్నారు. ఇరవై అయిదు సూత్రాల కార్యక్రమం సక్రమంగా అమలు జరుగేట్టు చూడాలనీ ప్రభుత్వ వ్యతిరేక, ప్రజావ్యతిరేక శక్తుల కార్యకలాపాల వల్ల జాగరూకత వహించాలని వారిని అణచివేయడంలో తోడ్పడాలనీ కాంగ్రెస్ కార్యకర్తలను కోరారు.

నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ కొత్తూరి సీతయ్యగుప్త అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ టి. హయగ్రీవాచారి తొలిపలుకులు చెప్పారు.

సంక్షిప్త వార్తలు

వాషింగ్టన్: వచ్చే వారం అమెరికా సూతనాధ్యక్షుడు శ్రీ జిమ్మీకార్టర్ ప్రమాణ స్వీకారం చేయనున్న భవనం "కేపిటల్"లో రహస్యంగా ప్రేలుడు పదార్థాలు పెట్టబడి ఉన్నాయని ఎవరో హెచ్చరిక చేయగా పోలీసులు భవనమంతా గాలించారు. కాని, ఏమీ లభించలేదు.

* * *

ఐక్యరాజ్యసమితి: దోక్వాన్నాపై దురాక్రమణ చర్యలను తక్షణం నిలిపివేయాలని భద్రతామండలి రొడీషియాను కోరింది.

* * *

బ్రస్సెల్స్: బెల్జియంలో తయారయ్యే మాగ్-వి మషీన్‌గన్నులు 10 వేలు కొనదానికి అమెరికా ఒక కాంట్రాక్టుపై సంతకాలు చేసింది.

* * *

తెహరాన్: పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన పశ్చిమ రాజ్యాలు, ముఖ్యంగా అమెరికా, కెనడా, బ్రిటన్ వర్ధమాన రాజ్యాలకు చెందిన మేధావులకు ఆశలు గొల్పి తమ దేశాలకు రప్పించుకొని వినరీతమైన లాభాలు గడించాయని ఐక్యరాజ్యసమితి నివేదిక పేర్కొన్నది.

* * *

న్యూఢిల్లీ: ఇరాక్‌లో నీటివనరుల ప్రాజెక్టుల అభివృద్ధి కృషిలో భారతదేశం తోడ్పాటుకు ఉభయ దేశాల మధ్య ప్రాథమిక చర్చలు పూర్తి అయినాయి.

* * *

మాస్కో: శాంతికాముక శక్తుల ప్రపంచ సదస్సు ఇక్కడ గత శుక్రవారం నుండి ప్రారంభమైనది. 500 మంది ప్రతినిధులు పాల్గొంటున్నారు.

అష్టానకవి పదవి

ఆర్యా,

ఆంధ్రప్రదేశ్ అష్టానకవి విశ్వనాథ మరణించటం వలన అష్టానకవిగా ఎవరిని నియమించాలా అని, ప్రస్తుతం తర్జనభర్జనలు జరుగుతున్నాయి, అష్టానకవి ఎందుకు? ఆయన కార్యతలు ఏమిటి? అనేవి ప్రధానమైన ప్రశ్నలు. ఆ పదవికి ఎటువంటి కార్యక్రమాలు నిధులు లేకుండా నామమాత్రంగానే ఉంచేపక్షంలో దాన్ని రద్దు చేయడం ఉత్తమం. సాహిత్య అకాడమీల మీద, తెలుగు అకాడమీ మీద, సాహిత్యం మీద అష్టానకవికి విశేష అధికారాలు కల్పించి. సాహిత్యపరంగా ప్రభుత్వానికి ప్రధానసలహాదారుగా అవకాశాలు కల్పించి ఆ తరువాత అన్ని విధాలుగా అర్హుడైన వ్యక్తిని అత్యుదయభావాలుగల వ్యక్తిని ఆ పదవిలో నియమించాలని, కోరుతున్నాను.

కె. మోహనరాజు

మిర్యాలగూడ:

(2)

ఆర్యా,

13-1-1977 నాటి ఆంధ్రభూమిలో తిరుమల రామచంద్రగారు వ్రాసిన లేఖను చూచి నేనీ లేఖ వ్రాయకుండ ఉండలేక పోతున్నాను.

ఆయన వ్రాసిన మొదటి లేఖను పాఠకులు చూసి ఆగ్రహం తెచ్చుకున్నారని వ్రాసినారు. ఆయన ఇంత తక్కువగా ఊహించినందుకు నేనెంతో విచారిస్తున్నాను. ఆ ఉత్తరం చూసి పాఠకులకు కోపము ఎందుకు వస్తుందో నాకు అర్థమవడంలేదు. నిజానికి ఎవరికి కోపమూలేదు. పగ అంత కంటే లేదు. ఇంకా చెప్పాలంటే ఈ లక్షణాలు వారి రెండవ ఉత్తరంలోనే అగుపిస్తాయి.

అష్టానకవి పదవిని రద్దు చేయాలని వచ్చిన సూచనలను ప్రచారమని కొట్టివేయడం సమంజసంగాలేదు.

వారు బోయిబీమన్నను అష్టానకవిగా సూచించారు. దాగానే ఉంది. కాని ప్రభుత్వం ఒక్కరినలహాలే పాటించాలని ఎక్కడుందిః మనది ప్రజాస్వామ్య ప్రభుత్వం అష్టానకవి పదవినిగురించి పలువురు అభిప్రాయాలను వెలిబుచ్చడం తప్పా? జనమంతా అష్టానకవి పదవి రద్దు చేయాలంటే వారుమట్టుకు ఏమి చేస్తారు? కాబట్టి ప్రతి ఒక్కరి అభిప్రాయాన్ని సహృదయంతో స్వీకరించడం ఉత్తమమని లక్షణం.

అష్టానకవి పదవి విషయంలో పాఠకులకు చర్చించుకునేటందుకు ఇంత మంచి అవకాశము ఇచ్చిన ఆంధ్రభూమి సంపాదకులకు నా హృదయపూర్వక అభినందనలు.

మొహ్మద్ అబ్దుల్ రహీం.

ఉప్పునూతల అప్పంపేట తాలూకా మహబూబ్‌నగర్ జిల్లా:

కాలేజీ లేని తాలూకా కేంద్రము

ఆర్యా,

తాలూకా కేంద్రమైన మా 'గజ్వేల్'లో ఇంతవరకు జూనియర్ కళాశాలలైనాలేదు. ఏ సౌకర్యము లేని జగదేవపూరము గ్రామములో జూనియర్ కళాశాల కలదు. ఇక్కడినుండి రోజూ వెళ్ళవలసి రావడం వల్ల మేము సరియైన సమయమునకు చేరలేక పోవుచున్నాము. ఆ కళాశాలలో, మొదటిసంవత్సరములో ఆరుగురము విద్యార్థులమున్నాము. ఈ ఆరుగురి విద్యార్థులకు 9 మంది లెక్చరర్లున్నారు. ఉన్న విద్యార్థులకు కూడా ఏ సౌకర్యము లేక శునకరి, నిద్దివేట. లేక హైదరాబాదు వెళ్ళవలసి వస్తున్నది. మీద విద్యార్థులకు ఈ పరిస్థితుల్లో చాల ఇబ్బంది కలుగుతున్నది. గజ్వేల్‌లో పదవతరగతి వరకే తదివి. వేరే ఊళ్ళకు వెళ్లలేక చదువు మానుకోవలసి వస్తున్నది. తాలూకాకేంద్రమైన ఉండి ఇంతవరకు కనీసం జూనియర్ కళాశాలైనా నోచుకోలేనివారు గజ్వేల్ విద్యార్థులు.

ఈ విషయంపై అధికారులు శ్రద్ధ వహించగలరని మనవి చేసుకొనుచున్నాము.

మనుస కిమన్

సబ్బని బాలురాజు

ఆడెపు కృష్ణమూర్తి

గజ్వేల్:

క్రీడాభూమి

ఇండియా తొలి ఇన్నింగ్స్‌లో 58 పరుగులకే మూడు వికెట్లు పతనం

మద్రాస్, జనవరి 15

మద్రాస్‌లోని చెపాక్ స్టేడియంలో మూడవ టెస్ట్ రెండవ రోజు ఆట ముగిసే సమయానికి భారత జట్టు తన తొలి ఇన్నింగ్స్‌లో మూడు వికెట్ల నష్టానికి 58 పరుగులు చేసింది. అందులో 17 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయిన భారతజట్టు ఆ తరువాత ఆట ముగిసే వరకూ మరో వికెట్ కోల్పోకుండా 58 పరుగులు చేయగలిగింది.

అంతకుముందు ఇంగ్లాండ్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో మొత్తం 262 పరుగులకు అంతా అవుటయ్యారు. బేడీ మదన్‌లాల్ ప్రవన్నల బౌలింగ్ ప్రావీణ్యాన్ని అడుగడుగునా ఎదుర్కొంటూ కూడా ఇంగ్లాండ్ 262 పరుగులు చేసినది. బ్రియర్లీ 59, గ్రిగ్ 54, ఏ. పి. ఇ. నాట్ 45, జె. తి. లివర్ 28, అండర్‌వుడ్ 28 పరుగులు చేశారు. బౌలింగ్:- మదన్‌లాల్ 21.5-43-2, అమర్‌నాథ్ 14-3-26-0, చంద్రశేఖర్ 25-4-69-0, బేడీ 48 పాయింట్ 5-16-72-4, ప్రసన్న 27-11-45-2.

భారత జట్టులో గవాస్కర్ 19పరుగులు, బ్రిజ్. పటేల్ 27 పరుగులతో బ్యాటింగ్‌లో ఉన్నారు. అమర్‌నాథ్, ఆలోక్ మన్‌కడ్ పరుగులేమీ చేయకుండానే అవుటయ్యారు. విశ్వనాథ్ తొమ్మిది పరుగులకు అవుటయ్యారు.

* * *

ఇంగ్లాండ్ జట్టుకు అయెండెక్స్ అవార్డు

బెంగుళూరు, జనవరి 15

కలకత్తాలో గత ఆదివారేదీన ముగిసిన రెండవ క్రికెట్ టెస్ట్‌లో భారతజట్టుపై 10 వికెట్ల తేడాలో గెలిచిన ఇంగ్లాండ్ జట్టుకు అయెండెక్స్ అవార్డులు లభించాయి. ఈ అవార్డు క్రింద ఇంగ్లాండ్‌జట్టు కెప్టెన్ టోనీగ్రిగ్‌కు ట్రోఫీతోపాటు ఐదువేల రూపాయల నగదుబహుమతిని అందజేశారు. ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకరరాయ్ బహుమతులు అందజేశారు.

19న వాసవీమహిళా సంఘానికి ప్రారంభోత్సవం

హైదరాబాదు, జనవరి 15

వాసవీ క్లబ్ వారి శ్రీ వాసవీ మహిళా సంఘానికి ఈ నెల 19వ తేదీన ప్రముఖ నవలా రచయిత్రి శ్రీమతి మాదిరెడ్డి సులోచన ప్రారంభోత్సవం జరుపుతారు.

ఆంధ్ర సారస్వత పరిషత్తులో జరిగే ఈ కార్యక్రమానికి రేడియో అక్కయ్య శ్రీమతి న్యాయపతి కామేశ్వర

68వ వారం

రామకృష్ణా – 70 ఎం. ఎం.
2_00. 6_00 .9_45

నేడే చూడండి !

శ్రీరామకృష్ణ చిత్రవారి
మంచికి మరోపేరు
కథ-దర్శకత్వం వి.యస్. రావు
నిర్మాత యం. మనోహర్
తుకాస్ ఫిల్మ్

నోబుల్
మల్లేపల్లి
రోజూ 3 ఆటలు: 2_30, 6-00, 9_30

దీపక్
నేడు ఉదయం 11_15 గంటలకు
ఒకనారి వందతుపాకులు
విజయలలిత, శుభ, రాజబాబు, రాజనాల

వెంకటేశ్వర
మూవింగ్ షో
నేడు ఉదయం 11_15 గంటలకు
పరమానందయ్య శిష్యులకథ
ఎన్.టి. రామారావు, కె. ఆర్. విజయ,
ఎల్. విజయలక్ష్మి.

నేడు 86వ రోజు
రోజూ 3 ఆటలు: 2_30, 6_15, 9_30

శ్రీ మధుసూదన్ ఆర్ట్స్ వారి నిర్మాణం
తూర్పుపడమర
దర్శకత్వం కె. రాఘవ
సాగర్ – అబిడ్స్, హైదరాబాద్
(రోజూ ఉదయం ఆటలు మాత్రమే
(రెగ్యులర్‌షో రేట్లపై)
అశోక్ – టబ్ కేసర్
శ్రీనివాస ఉప్పల్

నేడే చూడండి ! నేడే చూడండి!
నేడు 4 ఆటలు: ఉ॥ 11_00. 2_30, 6_00, 9_30
రీగల్ – కైరతాబాద్
అమర్ – సికింద్రాబాద్
శ్రీనివాస – ఖమ్మం
పంగం
కె.బాలచందర్
కోటివిద్యలు కూటికొరకే
రోజూ ఉదయం ఆటలు మాత్రమే
రెగ్యులర్ షో రేట్లపై

8 వ సంయుక్తవారం
శంకర్ బి. సి. సమర్పించు
హెచ్. ఎస్. రావల్స్
'లైలా మజ్నూ'
(ఈస్ట్‌మన్‌కలర్)
పాటలు: నాహిర్

సంగీతం: మదన్ మోహన్, జైదేవ్
రిషికపూర్, రంజిత, దెసీ, అస్రాని,
అమీనా ఇరాని, రంజిత్
దిల్ షాద్ సుధ ప్రశాంత్
3_00, 6_15, 9_30

నేడే చూడండి నేడే చూడండి

కా॥ శోభన్‌బాబు, శారద, కృష్ణకుమారి, సత్యనారాయణ, జ్యోతిలక్ష్మి, రాజబాబు.
బాలాజీ-ముషీరాబాద్
రోజూ 3 ఆటలు 2_30. 6_15. 9_30

అందరినీ ఆహ్లాదపరుస్తున్న చిత్రం!
'జిన్నీ ఔర్ జానీ'
(ఈస్ట్‌మన్ కలర్)
మహమూద్, హెలెన్, జిన్నీ, నూతన్,
అమ్జద్‌ఖాన్, రాజేష్‌ఖన్నా, హేమమాలిని,
రిషికపూర్

జమ్‌రుద్ సైక్లైన్
ఆశా సంగీత్
నేడు 4 ఆటలు 12_00,3_15,6_30,9_30
సంగీత్‌లో ఆటలు 12_45,3_30,6_30,9_30

అడ్వాన్స్ బుకింగ్
జమరుద్ : 12 గంటల నుండి 2 గంటలు, 4 గంటల నుండి 6 గంటలు
సంగీత్ : 11 నుండి 1 గంట, 4_30 నుండి 6 గంటలు

ముఖ్యమంత్రి వరద సహాయనిధికై లాలాగూడా రైల్వే వర్క్ షాప్ సిబ్బంది నాటక ప్రదర్శనద్వారా సేకరించిన ఐదువేల రూపాయల మొత్తాన్ని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ కె. ఎస్. రాజన్ 14వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావుకు సమర్పిస్తున్న దృశ్యం

నల్లగొండజిల్లాలో సామూదాయిక సేద్యపుబావులకై మరి 25 లక్షలు

నల్లగొండ, జనవరి 15

నల్లగొండ జిల్లాలో హరిజనులకు నివేశన స్థలాల పంపిణీకై కేటాయించిన పది లక్షల రూపాయలను పూర్తిగా వినియోగించిన దృష్ట్యా మరి పది లక్షల రూపాయలు కేటాయిస్తున్నట్టు సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రీ ఎస్. ఆర్. శంకరన్ జిల్లాస్థాయి అధికారుల సమావేశంలో ప్రసంగిస్తూ చెప్పారు.

హరిజనులకై ఉద్దేశించిన 724 సామూదాయిక సేద్యపు బావుల నిర్మాణం వచ్చే నెలాఖరులోగా పూర్తికానున్న దృష్ట్యా ఈ బావులకు అవసరమైన విద్యుచ్ఛక్తి మోటార్లు, ఆయిల్ ఇంజన్లు మంజూరీ పని ఈలోగా పూర్తిచేయాలని జిల్లా అధికారులను ఆయన కోరారు. సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టర్ శ్రీ కె. మాధవరావు ప్రసంగిస్తూ హరిజనులు వ్యక్తిగతంగా నెలకొల్పుకోనే పరిశ్రమలకు కూడా బ్యాంకుల సహాయం నేటిగాఅందే ఏర్పాటు ఉండాలని కోరారు

శ్రీ శంకరన్ శ్రీ మాధవరావు ఉభయులు రామన్నపేటవెళ్లిఅక్కడ హాస్టళ్లను తనిఖీచేశారు.అతరువాత ఈ తాలూకాలోని తుమ్మలగూడా, సిరిపురం గ్రామాలకు వెళ్ళి అక్కడ హరిజనులకు ఇచ్చిన పాడి పశువులను దుక్కిదెడ్డులను త్రవ్వించి పెట్టిన సామూదాయిక సేద్యపు బావులను తనిఖీ చేశారు.

సిరిపురం గ్రామంలో జరిగిన బహిరంగ సభలో జిల్లాకలెక్టర్ శ్రీ నాగరత్నంచేసిన విజ్ఞప్తికి సాంఘిక సంక్షేమశాఖ కార్యదర్శి శ్రీ శంకరన్ సమాధానమిస్తూ ఈ జిల్లా సామూదాయిక సేద్యపుబావుల త్రవ్వకానికి అదనంగా పాతిక లక్షం రూపాయలు మంజూరు చేస్తున్నట్టు తెలియజేశారు.

వీరు ఇరువురూ వెలుగుపల్లి, దెర్లగొరారము గ్రామాలకుకూడా వెళ్ళి అక్కడ అమలుజరుగుతున్న హరిజన సంక్షేమపథకాలను తనిఖీచేశారు.

ఇంటర్ ప్రయివేట్ అభ్యర్థులకు పాత సిలబస్‌కై విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 15

1977 మార్చిలో జరుగనున్న ఇంటర్మీడియట్ ప్రయివేటు అభ్యర్థులకు పాత సిలబస్‌నే అనుమతించాలని పాత నగరం యువజనసంఘంకార్యదర్శి శ్రీవిజయానంద రావుటక ప్రకటనలో విద్యామంత్రికి విజ్ఞప్తి చేసారు.

ఈ అభ్యర్థులు కొత్తసిలబసును పాటించాలని ఇంటర్మీడియట్ బోర్డ్ ఇదివరకు ప్రకటించింది.

కేవలం పరీక్షలకు రెండు నెలల ముందుగా సిలబసు మార్పువల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తుందని రెండు నెలలలో కొత్త సిలబస్ చదువడం కష్టమవుతుందని ఆయన అన్నారు.

యూనివర్సిటీలు, బోర్డ్‌లు సిలబసును మార్చినపుడు తప్పిన విద్యార్థులు పాత సిలబస్‌తోనే పరీక్షలకు హాజరయ్యేందుకు మూడు అవకాశాలు ఇవ్వాలని కూడా ఆయన కోరారు.

వైద్యనాథన్ గాత్రకచేరి

మహబూబ్‌నగర్, జనవరి 15

త్యాగరాజ ఆరాధనోత్సవాల సందర్భంగా ఇటీవల ఇక్కడ తంతిపాలాఖా అకౌంట్స్ అధికారి శ్రీ ఎం. ఆర్. వైద్యనాథన్ గాత్రకచేరి జరిగింది, మహబూబ్ నగర్ త్యాగరాజ గానసభవారు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు.

సౌరాష్ట్రరాగంలో "శ్రీ గణపతి" పాట హంసధ్వనిలో "రఘునాయక" దర్బార్‌లో "మోహన" సరస్వతి మనోహరిలో "ఎంత వేడుకొందురా" అఠాణలో "బాలకనకమయ" పాటలు ప్రేక్షకుల మనస్సులను రంజింపజేసాయి.శ్రీ శ్రీనివాసాచార్య వయొలిన్‌ను, శ్రీ వినోద్‌కుమార్ మృదంగంవాయించారు.

శ్రీ కిట్టా సుబ్రహ్మణ్యశాస్త్రి పంచరత్నాలు చదివి వినిపించారు. శ్రీ త్యాగరాజస్వామిజీవితవిశేషాలను శ్రీ ఆర్.సూర్యనారాయణ రచించి చదివారు. సభ అధ్యక్షుడు శ్రీ వి. గోపాలన్ శ్రీ వైద్యనాథన్ శ్రీ శ్రీనివాసాచార్య, కుమారి రామలక్ష్మి త్యాగరాజకృతులను ఆలపించారు.

కుమారి వాణి "మరువగలరా రాఘవ" అనే పాటపాడింది. కుమారి రమాదేవి వీణ వాయించారు.

గద్వాల సోదరులు శ్రీ అప్పన్న,పుల్లన్న నాదస్వరంతో కార్యక్రమం ముగిసింది.

గ్రామీణ పరిశ్రమల కార్యక్రమం పై 25న చర్చాగోష్ఠి

హైదరాబాదు, జనవరి 15

ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కార్యక్రమంపై ఈనెల 25న రాష్ట్రఖాదీ, గ్రామీణ పరిశ్రమలబోర్డు ఆధ్వర్యంలో బోర్డు కార్యాలయంలో చర్చాగోష్ఠి జరుగుతుంది, ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు గోష్ఠిని ప్రారంభిస్తారు. అఖిలభారత ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్ చైర్మన్ శ్రీ ఎ.యం. థామస్ అధ్యక్షత వహిస్తారు. ఆర్థికమంత్రి శ్రీ పి. రంగారెడ్డి, లఘు పరిశ్రమల మంత్రి శ్రీ వై. నారాయణ స్వామి ప్రసంగిస్తారు.

గ్రామీణ పరిశ్రమలపై 26న జరిగే సదస్సును సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీ భట్టం శ్రీరామమూర్తి ప్రారంభిస్తారు. గృహ నిర్మాణ మంత్రి శ్రీ పి. ధర్మారెడ్డి అధ్యక్షత వహిస్తారు.

అదనపు భూమి అప్పగింత

భువనగిరి, జనవరి 15

భువనగిరి వ్యవసాయమార్కెట్ కమిటీ అధ్యక్షుడు శ్రీ ఆర్. లక్ష్మీకాంతరెడ్డి బొల్లేపల్లిగ్రామంలోని తన 63 ఎకరాల మిగులుభూమిని ప్రభుత్వానికిస్వచ్ఛందంగా అప్పగించారు.

ఈ మేరకు ఆయన ఒక పత్రాన్ని గత వారం తహసీల్దార్‌కు పంపారు. గ్రామంలోని భూమిలేని పేదలకు ఈ భూమిని పంచిపెట్టాలని ఆయన కోరారు.

వరద సహాయనిధికి రైల్వే వర్క్‌షాప్ సిబ్బంది విరాళం

సికిందరాబాద్, జనవరి 15

ముఖ్యమంత్రి వరద సహాయ నిధికై లాలాగూడా రైల్వేవర్క్‌షాప్ సిబ్బందినిన్న ఇక్కడ రవీంద్రభారతిలో తెలుగునాటకం "పునరపిజననం" ప్రదర్శించి సేకరించిన మొత్తాన్ని ముఖ్యమంత్రి శ్రీ కె. వెంగళరావు స్వీకరిస్తూ సాంస్కృతిక కలాపాలలో సేవా కార్యక్రమాలలో ఇరోపికంగా పాల్గొనాలని రైల్వే సిబ్బందికి హితవు చెప్పారు.

దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ కె. ఎస్. రాజన్ ఐదువేల రూపాయల చెక్కును ముఖ్యమంత్రికి సమర్పించారు. తొలుత రైల్వే సోషల్ వెల్ఫేర్ సెంటర్ కార్యదర్శి శ్రీ కె. శ్రీహరిమూర్తి సభికులకు స్వాగతమిచ్చారు.

వర్క్‌షాప్ చీఫ్ ఇంజనీర్ శ్రీ ఏకాంబరం కూడా ప్రసంగించారు. డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ శ్రీ ఎం. జి. పోద్దార్ వందనసమర్పణ చేశారు.

చెకోస్లావేకియాకు చవాన్ ప్రయాణం

న్యూఢిల్లీ, జనవరి 15 (సమాచార్)

విదేశాంగ వ్యవహారాలమంత్రి శ్రీ వై. బి. చవాన్ నిన్న రుమేనియా, చెకోస్లావేకియాలో పర్యటనకై ఇక్కడినుండి బయలుదేరారు. తాను ఈరెండు దేశాల నాయకులతో సాగించే చర్చలవల్ల ఈ దేశాలతో మన స్నేహసంబంధాలు మరింత దృఢతరం కాగలవని తాను ఆశిస్తున్నట్టు ఈ సందర్భంలో జారీచేసిన ప్రకటనలో ఆయన అన్నారు.

తూర్పు యూరప్‌లో సోషలిస్టు దేశాలు కష్టకాలంలో మనకు అండగా నిలిచిన దేశాలనీ ఈ దేశాలతో మన వ్యాపారం సాంస్కృతిక, వైజ్ఞానిక రంగాలలో సంబంధాలు అనుదినం ప్రవర్ధమానమవుతున్నాయని శ్రీ చవాన్ అన్నారు.

సుంకెపల్లిలో హరిజనులకు రుణవిముక్తి

రామన్నపేట, జనవరి 15

రామన్నపేట తాలూకా సుంకెపల్లి గ్రామంలో నాలుగు హరిజన కుటుంబాలకు భూస్వామినుండి రుణవిముక్తి చేసారు.

తహసీల్దార్ శ్రీ టి. జనార్దనరెడ్డి భూస్వామితో సమాలోచనజరిపి పదకొండేండ్ల క్రితం హరిజనుల తల్లిదండ్రులు అప్పుకున్న మూడు ఎకరాల 32 గుంటల భూమిని తిరిగి వారికి అప్పగించారు.

పంట కోతకువచ్చినందున ఉగాది రోజు భూమిని ఆక్రమణ చేసుకోవడానికి హరిజనులు అంగీకరించారు.

ఢిల్లీ ప్రదర్శనలో కర్ణాటక పెవిలియన్‌కు బహుమతి

న్యూఢిల్లీ, జనవరి 15 (సమాచార్)

ఇక్కడ రెండు నెలలుగా జరుగుతున్న పరిశ్రమల ప్రదర్శనలో కర్ణాటక రాష్ట్ర వాణిజ్య, పరిశ్రమలశాఖవారి పెవిలియన్‌కు ప్రథమ బహుమతి, పంజాబ్ నేషనల్ బ్యాంకు పెవిలియన్‌కు ద్వితీయ బహుమతి లభించాయి. రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ నిన్న బహుమతి ప్రదానంచేశారు ఈ ప్రదర్శనను జాతీయ యువ వ్యవస్థా పకులసంస్థ ఏర్పాటు చేసింది.

ఇళ్లు నిర్మించి అద్దెకు ఇవ్వాలని కంటోన్మెంట్ బోర్డు నిర్ణయం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
సికిందరాబాద్, జనవరి 15

కంటోన్మెంట్ ప్రాంతంలో వినియోగదార్లకు సరఫరా చేసే నీటి చార్జీలు తగ్గించాలని తాను ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేయనున్నట్టు కంటోన్మెంట్ బోర్డు సమావేశంలో చైర్మన్ శ్రీ ఎ. ఎస్. బాజీ చెప్పారు.

కంటోన్మెంట్ ప్రాంతంలో నీటి సరఫరా పరిస్థితిపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ ఆయన పై విషయం చెప్పారు.

ప్రజలకు తక్కువ అద్దెపై ఇవ్వడానికి కంటోన్మెంట్ ప్రాంతంలో నిర్మించదలచుకున్న ఇళ్ల ప్లాన్లను ఈ సమావేశం ఆమోదించింది.

ఈ ప్రాంతంలో రైతుబజార్ మరమ్మతుకు వెంటనే చర్యలు గైకొనాలని ఈ సమావేశంలో తీర్మానించారు.

యువజన కాంగ్రెస్ వివాహ సలహా విభాగం ప్రారంభం

న్యూఢిల్లీ, జనవరి 15 (సమాచార్)

యువజన కాంగ్రెస్ వివాహ సలహా విభాగానికిగత గురువారంనాడుశ్రీ సంజయ్ గాంధి లాంఛనంగా ప్రారంభోత్సవం జరిపారు.

ఈ సందర్భంగా "నవతకం" అనే పేరున పరకట్టు దురాచారాలతో చిత్రీకరించిన ఇరవై నిమిషాల డాక్యుమెంటరీ చిత్రాన్ని ప్రదర్శించారు. ఈ విభాగం వర్ణాంతర వివాహాలనుకూడా ప్రోత్సహిస్తుంది.

కేంద్ర సమాచారశాఖామంత్రి శ్రీ వి. సి. శుక్లా, పరిశ్రమలమంత్రి శ్రీ టి. ఎ. పాయి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీమతి లంబికాసోని, ఢిల్లీ పి. సి. సి. కార్యవర్గ సభ్యులు ఈకార్యక్రమానికి హాజరైనారు.

ఉట్నూరుసమితిలో మరో పది గ్రామాల విద్యుదీకరణ

ఆదిలాబాద్, జనవరి 15

కలెక్టర్ పథకం క్రింద ఉట్నూరు సమితిలో ఇప్పటికి 22 గ్రామాల విద్యుదీకరణ పూర్తయింది. శివనూర్, జైనూర్, తాంసాగాన్, ఉషెగాన్, పోచమ్మలొద్ది, దామలంపల్లి, ఓర్సాయిపేట, కొత్తగూడ మొదలైన పదిగ్రామాల విద్యుదీకరణ మార్చిలోగా పూర్తవుతుంది. ఈ పథకంక్రింద వచ్చేరెండేళ్ళలోను మొత్తం 69 గ్రామాల విద్యుదీకరణ జరుగుతుంది.

ఉట్నూరు సమితి సర్పంచుల ఇటీవలి సమావేశంలో జూనియర్ ఇంజనీర్ శ్రీ పి. నారాయణగౌడ్ పైవివరాలను తెలియజేశారు.

విద్యుచ్ఛక్తి ప్రారంభమైన గ్రామాలలో కూడా వినియోగదారులు సర్వీస్ కనెక్షన్ తీసుకోవడానికి ముందుకు రావడంలేదు. విద్యుదీకరణ జరిగిన 22 గ్రామాలలో కేవలం రెండుగ్రామాల వినియోగదారులు మాత్రమే ఈ కనెక్షన్లు తీసుకున్నారని ఆయన చెప్పారు.

ఆదిలాబాద్ ఆర్.డి.వో. శ్రీ ఎస్. పట్టన్న సమావేశానికి అధ్యక్షత వహించారు.

హార్ట్ యౌవనమును అనుభవించుడు

శ్రీ పురుష సంబంధ వ్యాధులలో దీర్ఘకాలానుభవం గల అఖిల భారత ప్రఖ్యాతి గాంచిన
డా. రాజా
(Govt Regd) తో సంప్రదించుడి. వీరిచే మంత్ర బలహీనత, సంభోగ శక్తి సరిచేయుట మున్నగు వ్యాధులను ఔషధముల వలనను ఆధునిక విద్యుత్ పరికరముల లోను చికిత్స చేయుదురని మరియొక్కసారి రూఢిగా చెప్పబడుచున్నది. వీరి చికిత్స వలన మీకు త్వరితగతిని శాశ్వతారోగ్యం, యౌవనము కలుగును. సమయము ఉదయము 8 నుండి సాయంత్రము 9 గంటల వరకు.
రాజా డిస్పెన్సరీ
ఫోన్ : 52519
స్టేషన్‌రోడ్, కాచిగూడ, ప్రభాత్‌టాకీస్‌వద్ద
హైదరాబాద్ – 500027
Khan & Sons

4వ సంయుక్తవారం

బసంత్ రాజేశ్వర్
హైదరాబాద్ సికిందరాబాద్
రోజూ 3 ఆటలు: 2_30, 6_00, 9_30
రామా – వరంగల్

శ్రీనివాస – 35 ఎం. ఎం.
నేడు ఉదయం 11_30 గంటలకు
తోడూ నీడ
(సరికొత్త ప్రింటు)
ఎన్. టి. రామారావు, జమున, భానుమతి,
ఎస్. వి. రంగారావు

రాజేశ్వర్ – సికిందరాబాద్
రేపటి నుండి రోజూ ఉ. 11_00 గం.కు
శ్రీకాంత్ ప్రొడక్షన్స్
ఇంద్రజిత్
(క్రొత్తకాపి) (సతీసులోచన)
కా. ఎస్. టి. రామారావు, ఎస్. వి. రంగారావు, కాంతారావు. చలం, అంజలి.

నేడే చూడండి !
భీష్మ
(సరికొత్త ప్రింటు)
రామారావు, అంజలి
అప్సర – లాల్‌దర్వాజ
రోజూ 3 ఆటలు: 2_00, 6_00, 9_30

నేడే చూడండి !
గొప్ప పౌరాణిక చిత్రం
పాండవ వనవాసం
రామారావు, సావిత్రి, రాజనాల, ఎస్. వి. రంగారావు, హేమమాలిని.
జగత్
2_00, 5_45, 9_30

నేడు 80వ రోజు
రోజూ 3 ఆటలు: 2_30, 6_15, 9_30

నోబుల్ – మల్లేపల్లి
(రోజూ ఉదయం ఆటలు మాత్రమే
రెగ్యులర్ షో రేట్లపై)
బాలాజీ అన్నపూర్ణ
సిద్దిపేట జగిత్యాల
రామా బాలాజీ
జడ్‌చర్ల నారాయణ్‌పేట

విజయవంతమైన 8వ సంయుక్త వారం!
రోజూ 3 ఆటలు 2_30, 6_15, 9_30



అజంతా అశోక్ వెంకటేశ్వర శ్రీనివాస
సికిందరాబాదు నిజామాబాద్ సూర్యాపేట వరంగల్

విజయవంతమైన 11వ సంయుక్త వారం

దీపక్ – హైదరాబాద్ అంజలి – సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు 2_30, 6_00, 9_30
కృష్ణకళామందిర్ వినోదాడీలక్స్ లక్ష్మి
వరంగల్ ఖమ్మం మిర్యాలగూడ
—తెలంగాణ గీతా ఫిలింస్ (నవయుగ ద్వారా)

లత – నాంపల్లి
కేపే గొప్ప ప్రారంభం!
17, 18, 19, 20, 21, 22, 23 తేదీలు ఉదయం 11_30 గంటలకు

• కనుపాపకరవైనకనులెందుకోతనవారెవరువైనబ్రతుకెందుకో •
• ఎందుకో? ఎందుకో? ఎందుకో? అందుకో? అందుకో? అందుకో? ఊరుకోమిత్రి •
• జీవితమన్నాక మృత్యువరంటే మృత్యువరంటే మృత్యువరంటే •



నటరత్న పద్మశ్రీ N.T.రామారావు జమున గుమ్మడి నటించిన
ఆల్‌హిట్‌సాంగ్స్‌గల మరపురాని మహోజ్వల సాంఘిక చిత్రం.
శ్రీమధుకృష్ణ ఫిలింస్ సమర్పించు, వినోదావారి
చిరంజీవులు
...దర్శకత్వం: వేదాంతం రాఘవయ్య. సంగీతం: ఘంటసాల
మనసైనపాట మారనిపాట వినిపించేను- రావేచెలీ...

విజయవంతమైన 7వ సంయుక్త వారం!
రోజూ 3 ఆటలు: 2_30, 6_15, 9_30

సుదర్శన్ – 70 ఎం.ఎం
(రోజూ ఉదయం ఆటలు మాత్రమే)
(రెగ్యులర్ షో రేట్లపై)
ప్రభాత్
హైదరాబాద్
సరోజ్ సుందర్ రాధాకృష్ణటాకీస్
వరంగల్ ఖమ్మం మహబూబ్‌నగర్

బొంబాయి, మహారాష్ట్ర పి. సి. సిల విలీనావకాశం

బొంబాయి, జనవరి 15 (సమాచార్)

బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీని మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీతో విలీనంచేసే విషయమై మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎస్. బి. చవాన్ ఢిల్లీలో ప్రధానితో కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ డి. కె. బారువాతోనూ సమాలోచనలు జరిపారు.

చర్చల పర్యవసానమేమిటని ప్రశ్నించగా నిర్ణయ ప్రకటన జరిగేదాక తాను విషయంలో వ్యాఖ్యానించడం సముచితం కాదని శ్రీ చవాన్ అన్నారు. నిర్ణయం జరిగిన తర్వాత తన అభిప్రాయం వెల్లడించగలననికూడా ఆయన అన్నారు. అవసరమైతే అధిష్ఠానవర్గంతో తాను మళ్ళీ చర్చలు జరపగలననికూడా ఆయన అన్నారు.

ఈ ప్రతిపాదన కొంతకాలంనుండి పరిశీలనలో కలదని బొంబాయినుండే ఈ ప్రతిపాదన వచ్చి ఉంటుందన్నమాటను తాను కాదననికూడా ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ప్రతిపాదనకు మీరు అనుకూలమేనా అన్న ప్రశ్నకు జవాబు చెబుతూ అవివయంమీదే ఢిల్లీలో సమాలోచనలు జరిగాయని శ్రీ చవాన్ చెప్పారు.

భువనగిరిలో స్టేట్ బ్యాంకు రుణాల పంపిణీ

భువనగిరి, జనవరి 15

హైదరాబాద్ స్టేట్ బ్యాంకు భువనగిరి శాఖ ఇటీవల వెనుకబడిన తరగతులకు చెందిన 18 మందికి ఒక హరిజన స్త్రీకి వది వేల 985 రూపాయల వరకు రుణాలు మంజూరుచేసింది.

కిరాణదుకాణాలు, బట్టల దుకాణాలు, క్షౌరశాలలు మొదలగువాటిని నడుపుకోవడానికి రుణాలు మంజూరు చేసారు. హరిజన స్త్రీకి కూరగాయల వ్యాపారానికై మూడు వందల రూపాయలు ఇచ్చారు. మేనేజర్ శ్రీ ఎన్. కె. సోమేశ్వరరావు రుణాలు మంజూరు చేసారు.

కుంభమేళాలో ఉల్లిగడ్డ ధర పెరుగుదల

న్యూఢిల్లీ, జనవరి 15 (సమాచార్)

ఈ సంవత్సరం ఉల్లిగడ్డల ఉత్పత్తి బాగా తగ్గిపోవడంవలన, కుంభమేళా ఉత్సవాల వలన అలహాబాద్ ప్రాంతంలో ఉల్లిగడ్డలకు బాగా గిరాకీ పెరిగిపోయి, క్వింటాల్ ఒక్కంటికి నలభైనుండి అరవై రూపాయల వరకు ధరలు పెరిగిపోయాయి. జాతీయ వ్యవసాయ సహకార మార్కెటింగ్ సమాఖ్య ఎగుమతులను రద్దుచేసి ధరలు తగ్గించడానికి తగిన చర్యలు తీసుకొంటున్నది.

పరీక్షల పద్ధతి రద్దుకై రాష్ట్రస్థాయి సదస్సు విజ్ఞప్తి

మహబూబ్‌నగర్, జనవరి 15

పాఠశాలల విద్యార్థులకు పరీక్షలు నిర్వహించే పద్ధతిని రద్దుచేసి ఉపాధ్యాయుడే తన విద్యార్థి స్థాయిని ఎప్పటికప్పుడు తనుగొని మదింపుచేసే పద్ధతి ప్రవేశ పెట్టాలని విద్యా పరిశోధనామండలి శాస్త్రవేత్త ప్రొఫెసర్ శ్రీ వాస్తవ కోరారు.

పాఠశాల విద్య మదింపు పద్ధతులపై ఇక్కడ ఏర్పాటయిన రాష్ట్ర స్థాయి సెమినార్‌కు ప్రారంభోత్సవంచేస్తూ పైవిధంగా అన్నారు.

తాను చెప్పిన చదువును విద్యార్థి ఎంతవరకు నేర్చుకున్నది శోధించి తెలుసుకోవడమనేది ఉపాధ్యాయుని హక్కుమాత్రమేగాక అది అతని విధ్యుక్త ధర్మమనీ బయటివాళ్లు పరీక్షిస్తే అది అక్రమజోక్యమని భావించేస్థితి రావాలనీ ఆయన అన్నారు.

ఏడాదిలో అన్ని సబ్జక్టులలో చదివిన చదువును కలిసి ఏకమొత్తంగా పరీక్షించి పాసయినట్టు ఫేలయినట్టు తీర్పు చెప్పడం హేరమనీ సబ్జక్టులవారీగా ఎప్పటికప్పుడు మదింపు చేస్తూ ఉండాలనీ అటు "పాస్" ఇటు 'ఫెయిల్' ఈ రెండు మాటలలో సరికి చేయకుండా మధ్యశ్రేణులంటూ ఉండాలనీ ఆయన అన్నారు.

హైదరాబాద్ ప్రాంతీయ పరిశోధనాలయం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఏ. ఎం. భార్గవ ఈ సెమినార్ తొలి సమావేశానికి అధ్యక్షత వహిస్తూ ప్రస్తుత పరీక్షల పద్ధతిని నిశితంగా విమర్శించారు. "విద్యార్థి చదువు సంధ్యలను మదింపు చేయడమనేది అతనిని సరిదిద్ది అభివృద్ధి చేయడానికి ఉపయోగపడాలిగాని బయటివారికో చూపడానికి కాదు" అని డాక్టర్ భార్గవ అన్నారు.

"కొన్ని పాఠశాలలలో అన్నిసౌకర్యాలు ఉంటాయి. మరి కొన్ని పాఠశాలలలో కనీస సౌకర్యాలు కూడా ఉండవు. ఈ అసమానత ఈ అన్యాయం ఈ అంతరం తొలగిపోవాలి" అని శ్రీ భార్గవ అన్నారు.

పరీక్షల పేరుతో విద్యార్థులను అంచెలవారీగా పడగట్టే పద్ధతి పోవాలనీ రేషన్ పద్ధతి ప్రవేశపెట్టాలని విధాన మండలి సభ్యుడు శ్రీ వి. పి. రాఘవాచారి కోరారు. ప్రొఫెసర్ వేదాంతాచారి, డాక్టర్ ఇ. వి. రత్నయ్య కూడా ప్రసంగించారు.

రాష్ట్రోపాధ్యాయ సంఘం మహబూబ్‌నగర్ జిల్లాశాఖ, సోషలిస్టు సెక్యులరిస్టు, ప్రజాస్వామ్యవాద విద్యాప్రచారకుల సంస్థ సంయుక్త ఆధ్వర్యాన జరిగిన ఈ సెమినార్‌లో రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన 80 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆకాశవాణి

సోమవారం 17-1-1977

హైదరాబాద్—ఎ

6.10 భక్తిరంజని, వేములవాడ రాజేశ్వర సుప్రభాతం. సంప్రదాయ కీర్తనలు తరంగం 8.50కు, తిరిగి సాయంత్రం 5.15కు నుశీలాదేశిగన్: వయొలిన్, మధ్యాహ్నం 1.30 పద్మాస్వామినాథన్. గానం సాయంత్రం 5.50 సంస్కృత పరిచయం 6.25 బాలవిహార్ 8.00 మళ్ళీమందాం 8.50 నేదునూరి కృష్ణమూర్తి: గానం.

హైదరాబాద్—బి

ఉదయం 8.05 సితార్‌వాద్యం మధ్యాహ్నం 2.00 శాస్త్రీయ వంగీత్ రాత్రి 8.05 లోదాంతర్ టు మిర్ నూలన్‌దాయ: దాద్రా 8.15 క్రీడల వార్తావాహిని 9.30 వైరంగ్

యువవాణి

ఉదయం 7.25 యూనివర్సిటీ విద్యార్థులకు సాయంత్రం 6.15 కర్ణాటక సంగీతం జి. ఉమ, జి. గుణ: గానయుగళం 8.30 క్విజ్.

విజయవాడ

ఉదయం 6.10 భక్తిరంజని. శివస్తుతి నాతియాకలాం 7.45 వద్యఎకనం 8.30కు తిరిగి మధ్యాహ్నం 1.30కు మారికొండ కమలాదేవి: గానం సాయంత్రం 5.15 యువవాణి. కర్ణాటక సంగీతం 5.45 అలీ అక్బర్‌ఖాన్: సరోద్. 8.30 బాలవిహార్ 8.15 క్రీడల వార్తావాహిని 9.15 మధువన్ 9.30 నేదునూరి కృష్ణమూర్తి: గానం.

మణిమాల

మధ్యాహ్నం 12.00కు ప్రసారమయ్యే మణిమాల కార్యక్రమంలో స్వరమాధురి. రంగస్థల సంగీతం.

24 వ శివబాలయోగి 42 వ జయంతి

బెంగుళూరు, జనవరి 15

శ్రీ శివ బాలయోగి మహారాజ్ 42 వ జయంతి ఉత్సవం ఈ నెల 24 వ తేదీన ఇక్కడ జరుగుతుంది.

పాడి పశువుల పరిశ్రమ కామందులకు

"ది యునైటెడ్ ఇండియా ఫైర్ అండ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ వారి"

సంక్రాంతి శుభాకాంక్షలు

పశువుల భీమా వారోత్సవాల సందర్భంగా మీ పశువుల భీమా కొరకు

ఈ దిగువ పేర్కొనబడిన ఆఫీస్‌కు దయచేయ ప్రార్థన.

"ది చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా భవనము"

తిలక్ రోడ్, హైదరాబాద్—1.

ప్రస్తుతము ఎగ్జిబిషన్‌లో ఉన్న మా స్టాలుకు కూడ దయచేయ ప్రార్థన.

రామకృష్ణ స్టూడియోస్ వారి

సర్వత్రం

దానవీర శూర కర్ణ

నటన సార్వభౌమ యన్.టి.రామారావు అని

నేడే చూడండి నేడే చూడండి

శాంతి:- 20-1-77 గురువారంవరకు రోజూ 4 ఆటలు

షామ్, కమల్, ప్యారడైజ్:- నేడు 4 ఆటలు

శాంతి, షామ్: ఉ॥ 9-00, 1-00, 5-15, 9-15 గం॥

కమల్, ప్యారడైజ్: ఉ॥ 10-00, 1-30, 6-00, 10-00 గం॥

అడ్వాన్స్ బుకింగ్:

శాంతి: ఉ. 11 గంటల నుండి 1 గంట వరకు మరియు 2-30 గంటల నుండి 4-30 గంటల వరకు.

శాంతి — ఎయిర్‌కూల్డ్, హైదరాబాద్

షామ్ — ఎయిర్‌కండిషన్డ్, బైరతాబాద్

కమల్ — హైదరాబాద్

ప్యారడైజ్ — ఎయిర్‌కూల్డ్, సికింద్రాబాద్

నవీన్, రాజరాజేశ్వరి—వరంగల్ వినోదా—ఖమ్మం రమేష్, పిక్చర్‌ప్యాలస్—నిజామాబాద్

—శ్రీ నేషనల్ ఆర్టుపిక్చర్స్ రిలీజ్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనులశాఖ/రహదారులు—భవనములు

సూపరింటెండింగు యింజనీరువారి కార్యాలయము

ప్రజాపనులశాఖ/రహదారులు—భవనములు

ఏలూరు సర్కిలు—ఏలూరు

నెంబరు. 19/76-77 **చిట్ టెండరు నోటీసు** ది. 4-1-77

ఈ దిగువ తెలియ పర్చబడిన పనులకొరకు సీలు చేసిన కవర్లను ఆన్. యస్. కాంట్రాక్టు పద్ధతిలో దిగువ సూచింపబడిన క్లాసుల క్రింద. ప్రజాపనులశాఖ/రహదారులు-భవనములు/లో నమోదు అయిన కంట్రాక్టర్లనుండి. సూపరింటెండింగు యింజనీరు ప్రజాపనులశాఖ/రహదారులు-భవనములు/ఏలూరు సర్కిలు ఏలూరు వారిచే. వారి కార్యాలయమునందు ది. 18-2-77 తేదీ (భారత కాలమాన ప్రకారము) మధ్యాహ్నం గం॥ 3-30 నిమిషములవరకు తీసుకొని. అదే రోజు మధ్యాహ్నం గం॥ 3-40 నిలకు తెరువబడును.

ఇతర శాఖలలో నమోదు అయిన కంట్రాక్టర్లు. టెండరు షెడ్యూలు కొరకు పెట్టుకొనే దరఖాస్తులో, వారి యొక్క నమోదు పత్రమును జతపర్చి దాఖలు చేయవలయును.

ప్రథమ దరావత్తు సొమ్ము EARNEST MONEY DEPOSIT లేని టెండర్లు తిరస్కరింపబడును.

క్రమ సంఖ్య	పని యొక్క పేరు	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు	టెండరు షెడ్యూలు ఖరీదు	ప్రథమ దరావత్తు సొమ్ము: బలానా లేక డి. డి. రూపములో	ప్రథమ దరావత్తు సొమ్ము: బ్యాంకు గ్యారంటీ రూపములో	పనిపూర్తి చేయు కాలము	కంట్రాక్టరు యొక్క తరగతి
1	2	3	4	5	6	7	8
1.	నందిగామ - జొన్నలగడ్డ రోడ్డులోగల మునియేరు నది మీద వంతెన ఎప్రోచ్ మరియు గైడ్ బండలతోసహా నిర్మించుట. సబ్ వర్కు:- నందిగామ వైపునఎప్రోచ్‌ను నిర్మించుట	విజయవాడ	రు: 105/-	రు: 21,510/-	రు: 14,340/-	12 నెలలు	I మరియు II మాత్రము
2.	—దిలో— సబ్ వర్కు:- జొన్నలగడ్డ వైపునఎప్రోచ్‌ను నిర్మించుట	విజయవాడ	రు: 105/-	రు: 4,880/-	రు: 3,220/-	6 నెలలు	I నుండి III వరకు
3.	పోలవరం — నింగంపల్లి రోడ్డు కి. మీ. 3-0లో పోలవరం—కొండ్రికోట మధ్యగల వంతెనను నిర్మించుట.	ఏలూరు	రు: 105/-	రు: 10,500/-	రు: 7,000/-	12 నెలలు	I మరియు II మాత్రము
4.	మచిలీపట్నం — నూజివీడు — తల్లూరు రోడ్డు కి.మీ.10/4-6 లో యజలీ నదిమీద వంతెనను నిర్మించుట.	కృష్ణా	రు: 105/-	రు: 5,175/-	రు: 3,450/-	12 నెలలు	I నుండి III వరకు
5.	ప్రక్కిలంక—కొయ్యలగూడెం రోడ్డు కి. మీ. 2/0 లో పాత వంతెన స్థానే కొత్త వంతెన నిర్మించుట. (రెండవ పిలుపు)	ఏలూరు	రు: 105/-	రు: 6,450/-	రు: 4,300/-	12 నెలలు	I నుండి III వరకు

టెండరు షెడ్యూళ్ళకొరకు దరఖాస్తులు సూపరింటెండింగు యింజనీరు. ప్రజాపనులశాఖ/రహదారులు—భవనములు ఏలూరు సర్కిలు—ఏలూరు వారికి ది. 5-2-77 వ తేదీ సాయంత్రం 5-00 గంటలు వాటికి లేదా ఆ లోపునకాని చేరునట్లు పంపవలయును. పై దరఖాస్తులతోపాటుగా పైన తెలియ పర్చబడిన, టెండరు షెడ్యూలు ఖరీదు ఎటువంటి పరిస్థితులలోనూ వాపసు యివ్వబడదు 882 P.W., III OTHER REMITTANCES TO THE CREDIT OF EXECUTIVE ENGINEER వారి ఎకౌంటుకు చెల్లించి అందు మీదట పొందిన చలాను జతపర్చి పంపవలయును.

టెండరు షెడ్యూలు ఖరీదుగా DEMAND DRAFTS స్వీకరింపబడవు.

టెండరు షెడ్యూళ్ళు ది. 9-2-77 నుండి ది. 14-2-77 వ తేదీ వరకు కార్యాలయము పనిచేయు దినములలో సాయంత్రం గం. 5-00 వరకు యివ్వబడును.

ముఖ్యగమనిక:- టెండరు షెడ్యూళ్ళు పోస్టుద్వారా పంపబడవు. ఏలూరు సర్కిలు కార్యాలయములో తీసుకొనవలయును.

సం॥ టి. శ్రీనివాస ముదలి

సూపరింటెండింగు ఇంజనీరు

ఏలూరు

నేడే చూడండి నేడే చూడండి

గమనిక:- సుదర్శన్ 35 ఎం. ఎం. మీరా కోరనలలో 20వ తేదీ గురువారం వరకు రోజూ 4 ఆటలు

నేడు 4 ఆటలు:

సుదర్శన్-35 ఎం.ఎం. శోభన, నర్తకిలలో ఉ॥ 10-00, 2-00, 6-00, 10-00, చిత్రాణిలో ఉ॥ 9-30, 1-30, 5-30, 9-35 మీరాలో ఉ॥ 10-15, 2-15, 6-15, 10-10

సుదర్శన్ — 35 ఎం. ఎం. ఎయిర్‌కూల్డ్, హైదరాబాదు

మీరా ఎయిర్‌కూల్డ్, బైరతాబాదు

శోభన బాలానగర్

చిత్రాణి సికింద్రాబాద్

నర్తకి అల్వాల్

దుర్గాకళామందిర్ వరంగల్

అలంకార్ హనుమకొండ

రాఘవమహల్ ఖమ్మం

బాలకృష్ణ మరియు వెంకటేశ్వర కరీంనగర్

కృష్ణ సమర్పించు

మధురపద్మాలయా కంబైన్స్

కురుక్షేత్రము (కలర్ & సినిమాస్కోప్)

శ్రీ తారకరామ రిలీజ్. నిర్మాత: ఏయస్ ఆర్ ఆంజనేయులు దర్శకత్వం: కె. కామేశ్వరరావు B.A.

అడ్వాన్స్ బుకింగ్:- అన్నితియేటర్ల లోను రోజూ ఉ॥ 11 గంటల నుండి మ॥ 1 గంట వరకు, సా॥ 4 గంటల నుండి 6 గంటల వరకు పై తరగతులకు కలదు. శోభనలో ఆటలసమయాలలో

Printed by K. R. Pattabhiram, B.A.,for the Proprietors of The Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad, Managing Editor and Publisher K. R. Nandagopal, L.M.E.E, Editor Gora Sastry.